ప్రజాశక్తి

మంగళవారం 20 జూన్ 2023

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

విద్యుత్ భారాలపై ఆగ్రహం

ఎపిఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు తదితరులు

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిన విద్యుత్ ఛార్జీలపై సిపిఎం ఆధ్వర్యాన సోమవారం విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు.

సీతమ్మధార : సిపిఎం మద్దిలపాలెం, అక్కయ్యపాలెం జోన్ కమిటీల ఆధ్వర్యాన గురుద్వార్ సమీపంలో ఉన్న ఎపిఇపిడిసిఎల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ఎపిఇపిడిసిఎల్ సిఎమ్‌డిని నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ, పెంచిన విద్యుత్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు పెట్టే యోచనను రద్దు చేయకపోతే ప్రజా ఉద్యమం ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం గత ఏడాది కరెంటు ఛార్జీలు రూ.1400 కోట్ల భారాలను ప్రజలపై మోపిందన్నారు. స్లాబులు మార్చేసిందని, ఇప్పుడు సర్దుబాటు ఛార్జీలు పేరుతో రూ.6వేల కోట్ల భారాలు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో వాడిన కరెంటుకు సర్దుబాటు ఛార్జీలు పేరుతో మరలా వసూలు చేయడం సిగ్గుచేటు అన్నారు. 2014లో వాడిన కరెంటు ప్రతి యూనిట్‌కు 20 పైసలు, 2021 మేలో వాడిన కరెంటుకు యూనిట్‌కు 20పైసలు, 2023 ఏప్రిల్‌లో వాడిన కరెంటుకు యూనిట్‌కు మరో 40 పైసలు వేసి ప్రతి యూనిట్‌కు 80 పైసలు చొప్పున అదనపు భారం వేశారని తెలిపారు. ప్రజలపై విద్యుత్ భారాలు వేసేది లేదని జగన్ ప్రభుత్వం వాగ్దానం చేసి కరెంటు ఛార్జీలతో పాటు ఫిక్స్‌డ్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, సర్ ఛార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు ఛార్జీలు పేరుతో ప్రజలను దొంగ దెబ్బతీస్తోందని విమర్శించారు. ఈ అక్రమ ఛార్జీలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయకపోతే ప్రజాగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ, గృహ వినియోగదారులకు, రైతుల వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు పెట్టాలన్న బిజెపి విధానం అమలకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సిద్ధపడుతున్నారని, ఈ చర్యలు ఆంధ్ర రాష్ట్రానికి తీవ్ర ద్రోహం చేస్తాయని తెలిపారు. స్మార్ట్ మీటరు పెట్టే ప్రతి కనెక్షన్‌కు అయ్యేఖర్చు రూ.13 వేలు అని, దీని కాంట్రాక్టు అదానీ కంపెనీకి ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మద్దిలపాలెం జోన్ కార్యదర్శి వి.కృష్ణారావు, నాయకులు పి.వెంకటరావు, కె.కుమారి, జివిఎన్.చలపతి, బి.లక్ష్మీపతి, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు లోపలి పేజీల్లో....

అత్యుత్తమ వైద్యసేవలపై దృష్టి

ప్రజాశక్తితో మానసిక వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కెవి.రామిరెడ్డి

ప్రజాశక్తి-విశాఖపట్నం

"ప్రభుత్వ మానసిక వైద్యశాలలో రోగులకు సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు మెరుగుపర్చుతూ, మంచి వైద్య సేవలు అందించడానికి అవసరమైన చర్యలన్నీ తీసుకుంటున్నాం. వివిధ రకాల మానసిక సమస్యలతో బాధపడుతున్న రోగులు వైద్యశాలకొచ్చి చికిత్స తీసుకొనేలా వైద్యశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నాం. ఆసుపత్రి ఆవరణలో ఆహ్లాదకర వాతావరణం ఉండేలా కొన్ని పనులు చేపడుతున్నాం. రోగులకు సరఫరాచేసే ఆహారంలోనూ నాణ్యత పెంచడంతో పాటు అదనంగా ప్రతి రోజూ కాఫీ, సాయంత్రం స్నాక్స్ తప్పనిసరిచేశాం. రోగులకు అవసరమైన మందులు ఇస్తున్నాం. ఆరోగ్య శ్రీ ద్వారా వైద్యసేవలందిస్తున్నాం." అని విశాఖపట్నం ప్రభుత్వ మానసిక వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కారెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మానసిక వైద్యశాలలో రోగులకు లభిస్తున్న సేవలు, సదుపాయాలు వంటివి వివరించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

మానసిక వైద్యశాలలో అందిస్తున్న సేవలు ఏంటి?

మానసిక సమస్యలతో బాధపడుతున్న రోగులకు కౌన్సెలింగ్ ఇస్తుంటాం. మద్యపాన నివారణ, మత్తు ఇంజక్షన్ల నివారణ కేంద్రంవుంది. స్కిజో ఫ్రీనియా, యాంగ్జిటీ, ఆల్కహాల్ సమస్యలతో పాటు వివిధ రకాల మానసిక సమస్యలతో బాధపడుతున్న రోగులకు మంచి వైద్యసేవలందిస్తున్నాం. అత్యవసర సేవలు 24 గంటలు అందుబాటులో ఉన్నాయి.

మెరుగైన వైద్యసేవలకు తీసుకుంటున్న చర్యలు?

మానసిక రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. వైద్యశాల ఆవరణలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ కింద భవన నిర్మాణాలు పూర్తిచేసి ప్రారంభిస్తే మరిన్ని విభాగాలురానున్నాయి. సైకియాట్రిక్ నర్సులు, సైకియాట్రిక్ సోషల్ వర్కర్సు, సైకాలజీ విభాగం రానుంది. మానసిక సమస్యలతో బాధపడుతున్న చిన్న పిల్లలు, 60 ఏళ్ల దాటిన వృద్ధులు, మద్యపాన నివారణ కేంద్రంలో 20 పడకలు ప్రత్యేకంగావున్నాయి. వైద్యసేవలు పొందుతూ వివిధ రకాల పనులు చేసే రోగులను మనోవికాస ద్వారా ప్రోత్సహిస్తున్నాం.

ఆసుపత్రిలో సౌకర్యాలు ఎలా వున్నాయి?

ఆసుపత్రిలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా కొన్ని పనులు చేస్తున్నాం. మరమ్మతులు చేపడుతున్నాం. వైద్యులు, వైద్య

మిగతా 2లో..

కూలిన పాత భవనం బాల్కనీ స్లాబ్ : ఇద్దరికి గాయాలు

వార్త 2లో..

పిఎసిఎస్‌ల ప్రయివేటీకరణ దుర్మార్గం

వార్త 2లో..

'మిడ్డే'కు ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలి

వార్త 8లో..

21న అంతర్జాతీయ యోగా వేడుకలు

జిల్లా కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి-ఎంవిపి కాలనీ : ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యాన విశాఖలోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ఈ నెల 21వ తేదీన 9వ ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రపంచ యోగా దినోత్సవం కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 21వ తేదీన ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగులు, ప్రజలు, ఆసక్తి గల యువకులు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలన్నారు. ఆసక్తిగా ఉన్న పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించాలని డిఇఒను ఆదేశించారు. అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సంబంధించిన కరపత్రాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్, ఆర్‌డిఒ హుస్సేన్‌సాహెబ్, ఆయుష్ శాఖ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

ఖరగ్‌పూర్ డివిజన్‌లో భారీగా రైళ్ల రద్దు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : కోరమండల్ రైలు ప్రమాదం తో దెబ్బతిన్న ఖరగ్‌పూర్ డివిజన్‌లోని ఖరగ్‌పూర్-భద్రక్ సెక్షన్‌లోని బహనాగ బజార్ స్టేషన్‌లో ట్రాక్ నిర్వహణ పనుల కారణంగా 14 రైళ్ళను రద్దు చేశారు. ఈ నెల 19వ తేదీన 22643 ఎర్నాకులం-పాట్నా ఎక్స్‌ప్రెస్‌ను, 20వ తేదిన 18045 షాలిమార్-హైదరాబాద్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 18046 హైదరాబాద్-షాలిమార్ ఈస్ట్ కోస్ట్ ఎక్స్‌ప్రెస్, 22825 షాలిమార్-ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్, 22853 షాలిమార్-విశాఖపట్నం సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, 22825 షాలిమార్-ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్, 22887 హౌరా-ఎస్ఎంవి బెంగుళూరు టెర్మినల్ ఎక్స్‌ప్రెస్, 22807 సంత్రాగచ్చి - ఎంజిఆర్ చెన్నై సెంట్రల్ ఎక్స్‌ప్రెస్, 12774 సికింద్రాబాద్-షాలిమార్ ఎక్స్‌ప్రెస్, 22604 విల్లుపురం-ఖరగ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లను, ఈ నెల 21న 22826 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్-షాలిమార్ ఎక్స్‌ప్రెస్, 22864 ఎస్ఎంవి బెంగళూరు-హౌరా ఎక్స్‌ప్రెస్‌లను, 22న 22808 ఎంజిఆర్ చెన్నై సెంట్రల్- సంత్రాగచ్చి ఎక్స్‌ప్రెస్, 22644 పాట్నా-ఎర్నాకులం ఎక్స్‌ప్రెస్ రైళ్ళను రద్దు చేస్తున్నట్లు రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు.

కెకె లైన్‌లో పునరుద్ధరణ పనులు పూర్తి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : కొత్తవలస-కిరండూల్ లైన్‌లో వాల్తేర్ డిఆర్ఎం అనుప్‌కుమార్ సత్పతి ప్రత్యక్ష పర్యవేక్షణలో యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు చేపట్టి ట్రాక్ పునరుద్ధరణ పనులను పూర్తిచేశారు. బొడ్డవర సమీపంలో ఆదివారం సాయంత్రం గూడ్స్ రైలుకు చెందిన 6 వ్యాగన్లు పట్టాలు తప్పిన విషయం విధితమే. డిఆర్ఎం సీనియర్ అధికారులతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ వ్యాగన్ల రీ-రైల్మెంట్ 10 గంటలలోపు పూర్తి చేసి సోమవారం ఉదయం 08.10 గంటలకు ట్రాక్ పునరుద్ధరించారు.

కెకె లైన్ గూడ్స్ రైలు పట్టాలు తప్పిన కారణంగా ఈ నెల 19న 18513 కిరండూల్- విశాఖపట్నం నైట్ ఎక్స్‌ప్రెస్, 08551 విశాఖపట్నం-కిరండూల్ ప్యాసింజర్ రైలును, 20వ తేదీన 08552 కిరండూల్-విశాఖపట్నం ప్యాసింజర్ రద్దు చేసినట్లు రైల్వే శాఖ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎకె.త్రిపాఠి తెలిపారు.

పిఏసిఎస్‌ల ప్రయివేటీకరణ దుర్మార్గం

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : పిఏసిఎస్‌లలో 50 శాతం వాటాను ప్రయివేటు కంపెనీలకు అప్పజెప్పడం దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగుల యూనియన్(సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.అజయ్ కుమార్ విమర్శించారు. మర్రిపాలెంలోని డిసిసిబి కార్యాలయం ఎదుట జిల్లాలోని సహకార సంఘాల పిఏసిఎస్ ఉద్యోగులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 2050 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో పనిచేస్తున్న 7,500 మంది ఉద్యోగులు సుదీర్ఘంగా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నా, ప్రభుత్వంలో స్పందన లేకపోవడం విచారకరమన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో పిఏసిఎస్‌లను విలీనం చేస్తూ 1964 సహకార చట్టానికి చేసిన సవరణలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిఒ 36 ప్రకారం వేతనాలు అమలుపరచాలని డిమాండ్ చేశారు. మోనిటరీ బెనిఫిట్స్ 2016 ఏప్రిల్ 1 నుంచి చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యుటీ చట్ట ప్రకారం అమలు చేయాలని, రాష్ట్ర సహకార బ్యాంక్, జిల్లా శాఖ బ్యాంకులో కలిసి జిల్లాస్థాయి సపోర్ట్ ఫండ్ ఏర్పాటు చేయాలని, బకాయి జీతాలు చెల్లించాలని, సంఘాల్లో కంప్యూటరీకరణ పూర్తి చేసిన తర్వాతే బదిలీలు అమలు చేయాలని డిమాండ్‌చేశారు. సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే భారీ ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు పి.నాగభూషణం, ప్రధాన కార్యదర్శి ఆర్.శివరామకృష్ణ, కోశాధికారి ఒఎన్.ఈశ్వరావు, ఎంసిహెచ్.నాయుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, ఆర్.వెంకటరావు, శాంతి, సత్యనారాయణ, జగదాంబ, ఉమ్మడి విశాఖ జిల్లా సహకార ఉద్యోగులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. ఈ మేరకు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సిఇఒకు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.

ధర్నాలో పాల్గొన్న పిఏసిఎస్ ఉద్యోగులు

మొదటి పేజీ తరువాయి..

అత్యుత్తమ వైద్యసేవలపై దృష్టి

సిబ్బంది, రోగులకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం. మొత్తం 360 పడకల సామర్థ్యం కలిగిన ఈ వైద్యశాలకు ప్రతి రోజూ 25 నుంచి 30 మంది రోగులు కొత్తగా ఆసుపత్రికి వస్తుంటారు. గతంలో చూపించుకున్నవారు రోజుకు కనీసం 250 నుంచి గరిష్ఠంగా 400 మంది వరకు వస్తున్నారు. పేషెంట్స్ కేర్, పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాం. మంచినీరు, పారిశుధ్యం, ఫ్యాన్లు, బల్బుల సమస్యలేకుండా చూస్తున్నాం. పర్యవేక్షణ పెంచేందుకు సిసి కెమెరాలు తగినన్ని ఏర్పాటుచేస్తున్నాం. మరమ్మతు ఖర్చులు తగ్గించుకొనేందుకు సింటెక్స్ ట్యాంకుల బదులు శాశ్వత మంచినీటి ట్యాంకులు నిర్మించనున్నాం.

పీజీల క్లాసు రూమ్స్, సెమినార్ హాల్, మీటింగ్ హాల్, లైబ్రరీని తీర్చిదిద్దుతున్నాం. కంప్యూటర్ మరమ్మతులు తరచూరాకుండా ఏసీలు ఏర్పాటుచేస్తున్నాం. ఖర్చులు తగ్గించుకొని రోగులకు మంచి సేవలందించేందుకు దృష్టి పెట్టాం. ఆసుపత్రి పరిశుభ్రతపై దృష్టి పెట్టాం. ప్రతి రోగికీ మూడు జతల బట్టలు ఇస్తున్నాం.

వైద్యులు కొరత వుందా?

ఈ ఆసుపత్రిలో ఆ పరిస్థితిలేదు. వైద్యులు, సిబ్బంది సరిపడా ఉన్నారు. ఆసుపత్రిలో వివిధ రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తున్నాం. రోగికి అవసరమైన మందులు ఇస్తున్నాం. బయటకొనుక్కొనే అవకాశంలేకుండా కొన్ని ప్రత్యేక మందులు కొనుగోలుచేసి రోగులకు ఇస్తున్నాం. మందుల సంఖ్య పెంచుతున్నాం. మందుల కొరతలేకుండా రివ్యూ ఒపిలో రోగిపేరు, తీసుకొనే మందులు రికార్డు అయ్యేలా చూస్తున్నాం.

ఆరోగ్య శ్రీ సేవలు ఎలా వున్నాయి?

ఆరోగ్య శ్రీ ద్వారా మానసిక వైద్యసేవలు అందిస్తున్నాం. నాలుగు నుంచి 12కు ఆరోగ్య సేవలు పెరిగాయి. ప్రస్తుతం ఒక అంబులెన్స్ ఉంది. కొత్తగా మరొక అంబులెన్స్ రానుంది. ఆసుపత్రిలో రోగులకు సంబంధించిన మెడికల్ రికార్డ్ రూమ్ తీర్చిదిద్దుతున్నాం. పదేళ్ల కేషీట్ వెతుక్కోకుండా, క్షణాల్లో తీసేలా రికార్డు రూమ్ తయారుచేస్తున్నాం.

ఒఎస్‌టి సెంటర్ ఉపయోగాలేంటి?

మత్తు ఇంజక్షన్లు తీసుకునేవారికి కౌన్సెలింగ్, మందుల ద్వారా విముక్తులుచేసేందుకు ఒపియాయిడ్ సబ్‌స్టిట్యూషన్ (ఒఎస్‌టి) థెరపీ పద్ధతి మంచి ఫలితాలనిస్తోంది. ప్రస్తుతం 231 మంది ఇక్కడ సేవలు పొందుతున్నారు. వీరంతా వ్యక్తిగత, కుటుంబ, సామాజికంగా, ఉద్యోగరీత్యా బాగున్నారు.

రాజన్న ఆటోనగర్‌ను నిర్మించాలి : సిఐటియు

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : స్మార్ట్ విశాఖ ఆటో పార్ట్ స్క్రాప్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులకు తక్షణం రాజన్న ఆటోనగర్‌ను నిర్మించాలని సిఐటియు జగదాంబజోన్ కార్యదర్శి కెవిపి చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి కె.గణేష్ కోరారు. ఈ మేరకు సోమవారం స్పందనలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ, స్మార్ట్ విశాఖ సిటీ ఆటో పార్ట్ స్క్రాప్ డీలర్స్ అసోసియేషన్‌కు రాజన్న ఆటో నగర్ నిర్మాణం కోసం ఆనందపురం మండలం కనమాం సర్వేనంబర్ 50లో కేటాయించిన 150 ఎకరాల భూమిలో ఆటోనగర్ నిర్మించాలని కోరారు. నగరంలో పాత వాహనాల వ్యర్థాలను ఉపయోగంలోకి తెచ్చే విధంగా తయారుచేసి, ఆటో స్క్రాప్ వ్యాపారాలు చేసుకుంటూ 2 వేల మంది కార్మికుల కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. ఇంత మందికి ఉపాధి కల్పిస్తున్నా ఈ వ్యాపారాన్ని నగర శివారుకు తరలించాలని జివిఎంసి తీవ్ర ఒత్తిడికి గురి చేయడమే కాకుండా, భారీగా పెనాల్టీలు కూడా వేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

సాయిలక్ష్మికి అన్యాయం తలపెట్టిన..
మంత్రి గన్‌మెన్‌లను సస్పెండ్ చేయాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : కాకినాడ రూరల్ రాయుడుపాలెనికి చెందిన వికలాంగురాలు రాజులపూడి సాయిలక్ష్మి చంద్రకు అన్యాయం తలపెట్టిన మంత్రి దాడిశెట్టి రాజా గన్‌మెన్‌లు (పోలీసు కానిస్టేబుళ్లు) మెరపల శివ, మెరపల కన్నయ్య, కాకినాడ డిఎస్‌పి మురళీకృష్ణను తక్షణమే సస్పెండ్ చేయాలని, వికలాంగురాలికి మెరుగైన వైద్యం అందించి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ ఆమె తల్లి రాజులపూడి ఆరుద్ర సోమవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దివ్యాంగ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (జెఎసి) అధ్యక్షుడు కొణతం చంద్రశేఖర్ (చిత్తూరు), ఉపాధ్యక్షులు సి.మాధవన్ (తిరుపతి), కోలా మధు (విజయనగరం), ఏనుగంటి వెంకట కృష్ణారావు (గుంటూరు), గౌరవాధ్యక్షులు ఉమాపతి పెళ్లై మీడియాతో మాట్లాడుతూ, ఆరుద్ర ఆమె వికలాంగ కుమార్తె సాయి లక్ష్మిచంద్రకు చెందిన ఆస్తులను అన్యాక్రాంతం చేయాలనే దుర్బుద్ధితో మంత్రి రాజా గన్‌మెన్‌లు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వారిని అనేక రకాలుగా చిత్రహింసలు గురి చేస్తున్నారన్నారు. దీనిపై గతంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోలేదని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇంటి వద్ద బాధితులు ఆత్మహత్యాయత్నం చేయగా సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి ఆదేశించినప్పటికీ కాకినాడ జిల్లా అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చేవరకు ఈ దీక్షను గాంధీ విగ్రహం వద్ద కొనసాగిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పండూరి నూకరాజు, మహిళా ఉపాధ్యక్షులు ఎస్.మల్లేశ్వరి, ఎం.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి : విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో డాక్టర్ అంబేద్కర్ గురుకులాల్లోని బాల, బాలికల పాఠశాలల్లో 6,7,8,9 తరగతుల సీట్లు ఖాళీల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అంబేద్కర్ గురుకులాల ఉభయ జిల్లాల సమన్వయకర్త ఎస్.రూపావతి తెలిపారు. దేవరాపల్లి, గొలుగొండ, సబ్బవరం, శ్రీకృష్ణాపురం బాలుర గురుకులాల్లో ఆరో తరగతిలో 54, ఏడులో 25, 8లో 18, 9లో 15 సీట్లు, మేహాద్రిగెడ్డ, నక్కపల్లి, నర్సీపట్నం, తాళ్లపాలెం, కొక్కిరాపల్లి, సిఒఇ మధురవాడ బాలిక గురుకుల పాఠశాలల్లో ఆరులో 77, ఏడులో 24, 8లో 26, 9లో 22 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు తమ సమీపంలోని పాఠశాలల్లో లభించే దరఖాస్తుకు ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్‌పోర్టు ఫోటోలు, జతచేసి ఈ నెల 23వ తేదీ సాయంత్రం ఐదు గంటల్లోగా పాఠశాలకు అందజేయాలని కోరారు. ఈ నెల 24న ఉదయం 10 గంటలకు దరఖాస్తు చేసుకున్న పాఠశాలల్లో జరిగే ప్రవేశ పరీక్షకు విద్యార్థులు హాజరుకావాలని సూచించారు. ప్రవేశ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా సీట్లు భర్తీచేయనున్నట్లు తెలిపారు. వివరాలకు హెల్ప్‌లైన్ 0891-2799641ను సంప్రదించాలని సూచించారు.

కూలిన పాత భవనం బాల్కనీ స్లాబ్ : ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : పాత నగరంలోని రాజా రామ్మోహనరావు వీధిలో సోమవారం ఉదయం ఒక పాత భవనం రెండవ అంతస్తులోని బాల్కనీ స్లాబ్ కూలిపోయింది. తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి స్లాబ్ కూలిపోయిన సంఘటనలో భవనం యజమాని చిట్టిబోయిన నాగరాజు (50), అతని కుమారుడు ప్రవీణ్ (25) తీవ్రంగా గాయపడ్డారు. భవనం స్లాబ్ కూలిన సంఘటనపై సమాచారం అందిన వెంటనే సూర్యాబాగ్‌లోని అగ్నిమాపక దళ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ లేడర్, తాళ్లు సహాయంతో గాయపడ్డ నాగరాజు, ప్రవీణ్ లను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అప్పటికే సమాచారం అందుకొని వచ్చిన 108 వాహనంలో వారిద్దరిని కెజిహెచ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి పి.సింహాచలం, సిబ్బంది వెంకటరావు, శ్రీనివాస్, ఎం.రామ్‌కుమార్, హెచ్‌జి.బాలాజీరెడ్డి పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే గణేష్‌కుమార్

బాల్కనీ కూలిన సంఘటన స్థలాన్ని సోమవారం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరును స్థానికులనడిగి తెలుసుకున్నారు. అక్కడినుంచి కెజిహెచ్‌కు వెళ్లి ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న తండ్రి కొడుకులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందుకోవాలని కెజిహెచ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ప్రమాదంలో గాయపడ్డ ఇద్దరికీ ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎయిర్‌పోర్టు డైరెక్టర్ రాజారెడ్డి

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖపట్నం ఎయిర్‌పోర్టు డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజారెడ్డి సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జునను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజారెడ్డికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అంకితభావంతో పనిచేసి టూరిస్టులకు ఇబ్బందులు లేకుండా విశాఖ ఎయిర్ పోర్టుకు మంచి పేరు తీసుకురావాలని రాజారెడ్డికి కలెక్టర్ సూచించారు. జిల్లా యంత్రాంగం తరపున ఎయిర్ పోర్టు అభివృద్ధికి సహకారం అందిస్తామన్నారు.

శారదా పీఠంలో భారత క్రికెటర్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : భారత క్రికెట్ జట్టు ఆటగాడు కెఎస్.భరత్ సోమవారం విశాఖ శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతిని కలిశారు. చాతుర్మాస్య దీక్ష కోసం విశాఖ నుంచి రిషికేష్‌కు బయలుదేరిన స్వాత్మానందేంద్ర స్వామిని ఎయిర్‌పోర్టులో కలిసి ఆశీస్సులు అందుకున్నారు.

జగనన్నకు చెబుదాం
వినతుల వెల్లువ

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.ఎం.త్రివిక్రమవర్మ సోమవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన స్పందనకు 61 విజ్ఞప్తులు వచ్చాయి. పోలీసు కమిషనర్ త్రివిక్రమవర్మ ప్రజల సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కలెక్టరేట్‌లో కలెక్టర్ మల్లికార్జున నిర్వహించిన "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి 210 మంది తమ విజ్ఞప్తులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాం వెబ్ సైట్‌లో నమోదైన అర్జీలను తక్షణమే పరిష్కరించాలన్నారు.

జివిఎంసిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి 77 వినతులు వచ్చాయని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్‌వర్మ తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE VI ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
O.S.No. 77 / 2014

Between:
Sri.Bandaru Venkata Suryam ...Plaintiff
And:
Smt.Taduri Janaki Pandit & 9 Others ...Defendants

NOTICE

To:
Sri S.E.JILANI,
Fathers Name not known to the Plaintiff Muslim, aged 45 years, Flat No. G-2/A Varaha Enclave, Dabagardens, Visakhapatnam-20.

Please take notice that the above suit filed by the plaintiff for DECLARATION that the plaintiff is the absolute owner of the suit schedule flat property and direct the defendants including you to vacate the said flat and hand over the possession to him and also claimed damages for Rs. 2,22,000/- against the defendants 7 to 10 of you and Rs. 3,000/- per month from june, 2007 to August, 2013 and with future rents and also costs of the suit etc., and the same is posted to **17-07-2023** for your appearance. If you got any objections please attend the above Honourable Court, Visakhapatnam at **10-30 A.M., on 17-07-2023** in person or through your advocate without fail, other wise the matter will be decided in your absence.

J.A.NAIDU,
Advocate & Addl. Public Prosecutor
12th Addl. District & Sessions Judge Court, D.No. 12-18-1, Prakasaraopeta Near Jagadamba Jn., Visakhapatnam-2
Cell : 94404 28782, 77022 57730
Visakhapatnam
Dt. 19-6-23

IN THE HON'BLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S.214/2022

Between :
State Bank of India, SME Centre, Collectorate Compound, Maharanipeta, Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff
And:
M/s. Bhavya Sree Traders, Rep. by its Prop: Kotturu Bulli Venkayya & Another ... Defendants

SUMMONS

To,
D-1: M/s. Bhavya Sree Traders, Rep. by its Proprietor: Sri Kotturu Bulli Venkayya, D.No.26-1-24/3, Satyanarayana Theatre, Bowdara Road, 1-Town, Visakhapatnam-530001.
D-2: Sri Kotturu Bulli Venkayya, R/o. Flat No.13-1-1/A, Vigneswara Enclave, Anthony Nagar, Visakhapatnam-530002.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **02-08-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **02-08-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI,
Advocate, Visakhapatnam.
Cell: 7396518669.

IN THE HONOURABLE COURT OF THE JUDGE : III ADDITIONAL CHIEF METROPOLITAN MAGISTRATE AT GAJUWAKA
D.V.C.No. 24 / 2018

Between:
Pola Lavanya ... Complainant
And:
Pola Krishnamouli and others ...Respondents

To,
Respondents:
1. Pola Krishna Mouli, S/o. Lakshmu Naidu, Hindu, aged 38 years, Presently Residing at Madhurawada, Visakhapatnam District Permenaent residing at D.No. 1-49, Jogimpeta Village, Appayyapeta Post, Seethanagaram Mandal, Vizianagaram District.
2. Pola Murali, S/o. Lakshmu Naidu, Hindu, aged 33 years, Presently Residing at Madhurawada, Visakhapatnam District Permenaent residing at D.No. 1-49, Jogimpeta Village, Appayyapeta Post, Seethanagaram Mandal, Vizianagaram District.
3. Cheekati (Amarapu) Ganga Bhavani, W/o. Madhusudan Rao, Hindu, aged 28 years, Presently Residing at Madhurawada, Visakhapatnam District Permenaent residing at D.No. 1-49, Jogimpeta Village, Appayyapeta Post, Seethanagaram Mandal, Vizianagaram District.

NOTICE

Please, take notice that the above named Petitioner filed the case against you for Under Section 12 of Protection of Women from Domestic Violence Act 2005 and the same was posted to 22-06-2023 for your appearance either in person by an authorized representative at 10-30 A.M. before the Honourable Court of the III Additional Chief Metro politan Magistrate at Gajuwaka, Andhra Pradesh State, failing which the matter will be decided in your absence.

(As per the order of the Honourable Court of the III ACMM at Gajuwaka)

POLINAIDU VUDAMALA
Advocate, Block No.V
Flat No. 5RA, J.J.Modern Homes
Anthony Nagar, Visakhapatnam-2
Cell : 9966631486

గందరగోళ ప్రచారాలు నమ్మొద్దు

జ్యూట్ మిల్లు క్వార్టర్స్ కూల్చేసే పరిస్థితి లేదు!

సమావేశంలో మాట్లాడుతున్న మూర్తి

ప్రజాశక్తి -తగరపువలస : చిట్టివలస జ్యూట్‌మిల్లు కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను కూల్చేస్తారంటూ కొంతమంది జ్యూట్ యాజమాన్య అనుకూలురు చేస్తున్న ప్రచారంలో నిజం లేదని సిఐటియు భీమిలి జోన్ అధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి, చిట్టివలస జ్యూట్‌మిల్స్ మెకానికల్ వర్కర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి రవ్వ నరసింగరావు, నాయకులు ఎస్ అప్పలనాయుడు కార్మికులకు స్పష్టం చేశారు సోమవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, కార్మికులను గందరగోళ పరిచే ప్రకటనలు, ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. క్వార్టర్లను కూల్చివేసే ప్రయత్నాలను కార్మికులతో కలిసి అడ్డుకుంటామని హెచ్చరించారు.

రైతు సంక్షేమానికి పెద్దపీట

ప్రజాశక్తి -ఆనందపురం : రైతు సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పెద్దిపాలెం పంచాయతీలో రూ.21.80 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం ప్రారంభించారు. వెల్లంకి పంచాయతీలో జగనన్న కాలనీలో రూ.4.48కోట్లతో నిర్మించనున్న మంచినీటి పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి మాట్లాడుతూ, సాగుబడిలో రైతులకు సాయంగా ఉండాలన్న సంకల్పంతో రైతు భరోసా కేంద్రాలను నెలకొల్పి విత్తనాలు, ఎరువులతోపాటు అన్ని రకాల వ్యవసాయ సహకారాన్ని సిఎం జగన్ రైతులకు చేరువ చేశారన్నారు. దండుగ అనుకునే వ్యవసాయాన్ని పండగ అనుకునే పరిస్థితులను కల్పించారన్నారు. జగన్ అమలు చేస్తున్న పథకాలకు ప్రజల్లో విశేష ఆదరణ ఉందని, రాబోయే ఎన్నికల్లో వైసిపి గెలుపు తథ్యమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భావిశెట్టి భారతమ్మ, లక్ష్మణరావు, జెడ్‌పిటిసి కోరాడ వెంకటరావు, ఎంపిపి మజ్జి శారదా ప్రియాంక, ఎంపిడిఒ లవరాజు తహశీల్దార్ రామారావు పాల్గొన్నారు.

రేపు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి -మధురవాడ: మధురవాడ ఫీడర్ నిర్వహణ, మరమ్మతులు చేపట్టనున్న నేపథ్యంలో ఈనెల 21న బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఇపిడిసిఎల్ జోన్ 3 ఎపిఇపిడిసిఎల్ డిఇఇ పి. శ్రీనివాసరావు తెలిపారు. మధురవాడ మెయిన్ రోడ్, భగవాన్ దాస్ కాలనీ, ఎంఎస్ఆర్ లేఅవుట్, సాయిప్రియ లే అవుట్, చంద్రంపాలెం, భాస్కర్ నగర్, సంపత్ నగర్, ఉజ్వల హోస్పిటల్ తదితర ప్రాంతాల్లో బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఎఇ శ్రీరామమూర్తి తెలిపారు.

భూములను లాక్కొన్నారని ఫిర్యాదు

ప్రజాశక్తి -పద్మనాభం :తమ సాగు, ఆధీనంలో ఉన్న భూములను కొంతమంది వ్యక్తులు అన్యాయంగా లాక్కొంటున్నారని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఏడుగురు వాడపల్లి కుటుంబసభ్యులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. తుని వలస పంచాయతీ నర్సాపురంలో సర్వే నెంబర్ 74,94ల్లో 15 ఎకరాల భూమి తమ అనుభవంలో ఉందని, దానికి సంబంధించి భూమిస్తురశీదులు కూడా ఉన్నాయన్నారు. కొందరు రాజకీయ నేతల అండతో సాగుబడిలో తమ పేర్లను తొలగించి, వేరొకరి పేర్లు నమోదు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై జెడ్‌పిటిసి శంకర్, గిరిబాబు తదితరులు తమకు ఫోను చేసి ఫిర్యాదు వాపసు చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. దీనిపై ఇప్పటికే ఏప్రిల్ 17న కలెక్టరేట్ స్పందనలో ఫిర్యాదు చేశామని అంటున్నారు.

జూ పార్కును అందంగా తీర్చిదిద్దుతాం

పిసిసిఎఫ్ వై.మధుసూధన రెడ్డి

ప్రజాశక్తి - ఆరిలోవ :సందర్శకులకు మంచి అనుభూతితో పాటు విజ్ఞానాన్ని అందించే విధంగా జూ పార్కును తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్(పిసిసిఎఫ్) చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ వై.మధుసూధన రెడ్డి అన్నారు. సోమవారం సిసిఎఫ్ శ్రీకంఠనాథరెడ్డితో కలిసి ఇందిరా గాంధీ జంతు ప్రదర్శన శాలను సందర్శించారు. జూ పార్కులో చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. సావనీర్ అవుట్‌రీచ్ సెంటర్, విజిటర్ రెస్టింగ్ ఏరియాలో చేపడుతున్న పనుల తీరుపైకొంత అసహనం వ్యక్తం చేశారు. పనుల్లో కొన్ని మార్పులు చేయాలని సూచించారు. అనంతరం హిమాలయన్ గోరల్, హిమాలియన్ బ్లాక్ బేర్, మౌస్ డీర్‌లను వాటికోసం నిర్మించిన ఎన్‌క్లోజర్లలోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశాఖ వంటి మహానగరంలోని ఇందిరాగాంధీ జులాజికల్ పార్కులో సిబ్బంది కొరత ఉందని, ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తే వెంటనే పోస్టులను భర్తీ చేస్తామన్నారు. ఈ లోగా అవుట్

ఎన్‌క్లోజర్‌లోకి జంతువులను వదులుతున్న మధుసూధన రెడ్డి

సోర్సింగ్ పద్ధతిన పదిండి వరకు సిబ్బందిని నియమిస్తామన్నారు. జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా మాట్లాడుతూ జంతువుల సంఖ్యను పెంచేందుకు విదేశీ జంతు ప్రదర్శన శాలలతో పాటు దేశంలో వివిధ జూపార్కుల నుంచి కొత్త జంతువులను తీసుకొస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో డిఎఫ్ఒలు అనంత శంకర్, జి.లక్ష్మణ్, సోమసుందరం, డిసిఎఫ్ జి.మంగమ్మ, అసిస్టెంట్ క్యూరేటర్లు బి.గోపి, బి.గోపాలనాయుడు, ఎఫ్ఎస్ఒలు బి.భారతి, ఎల్.రాజేశ్వరరావు పాల్గొన్నారు.

కాలువల నిర్మాణంలో కొరవడిన శాస్త్రీయత

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక సంగివలస డివిజన్ నిర్మించిన పార్కు కొండప్ప చెరువు మురుగు నీటి మళ్లింపునకు జివిఎంసి చేపట్టిన కాలువల నిర్మాణం అశాస్త్రీయం, అసంబద్ధంగా ఉందని సాగుదారులైన పలువురు రైతులు ఆరోపించారు. సోమవారం సాయంత్రం సంబంధిత చెరువు వద్ద విలేకరులతో రైతులు చోడిపల్లి సాయి జయశంకర్, మాడబత్తుల గుర్నాథరావు, నాగోతి వెంకటరమణ, సమీపంలో ఉఅల్లూరి సీతారామరాజు కాలనీకి చెందిన జోగ సన్యాసిరావు మాట్లాడుతూ, గతంలో చెరువులోని నీరు చప్టా నుంచి గెడ్డలోకి వెళ్లేదన్నారు. అయితే పార్కు నిర్మాణంలో భాగంగా చప్టా వద్ద మట్టం ఎత్తుగా చేయడంతో నీరు గెడ్డలోకి వెళ్లే పరిస్థితి లేదన్నారు. దీన్ని సాకుగా చూపి జివిఎంసి అధికారులు అనాలోచితంగా ఎత్తు ప్రాంతంలోకి నీరు మళ్లించేలా కాల్వ నిర్మాణ పనులు చేపట్టడం వల్ల కోట్ల రూపాయలు ప్రజాధనం వథా తప్ప ప్రయోజనం లేదన్నారు. మరో వైపు భారీ వర్షాలకు పొరపాటున కాలువ గట్టుకు గండిపడితే, పంట పొలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని వాపోయారు. ఇప్పటికైనా జివిఎంసి అధికారులు చప్టా వద్ద మట్టం తగ్గించి, గతంలో మాదిరిగా చెరువు నీటిని గెడ్డలోకి మళ్లించే చర్యలు తీసుకోవాలని కోరారు

ఆణిముత్యాలుకు అభినందన

ప్రజాశక్తి -సీతమ్మధార : 25వ వార్డు మధురానగర్ జివిఎంసి ఉన్నతపాఠశాలలో గతేడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు కింద నగదు ప్రోత్సాహకం, ప్రశంసాపత్రాలను స్థానిక కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యుడు సారిపల్లి గోవింద్ సోమవారం అందజేశారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సురేష్, హై స్కూల్ హెచ్ఎం శాంతి కుమారి, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం దేముడు, ఎడ్యుకేషనల్ సెక్రటరీ జ్యోతి, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అలేఖ్యకు అభినందన

ప్రజాశక్తి -ములగాడ: అస్సాం కజిరంగా యూనివర్సిటీలో జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని పలువురి ప్రశంసలు అందుకున్న సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీరు వి.అలేఖ్యను సోమవారం కళాశాలలో జరిగిన సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అభినందించారు. జాతీయ సమైక్యత శిబిరాలలో పాల్గొని, అరుదైన గౌరవాన్ని అలేఖ్య దక్కించుకుందన్నారు. ఎన్ఎస్ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయాదేవి మాట్లాడుతూ, తమ వాలంటీర్లకు జాతీయ స్థాయి అవకాశాన్ని కల్పించిన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి, యువజన క్రీడల కేంద్ర మంత్రిత్వ శాఖకు ధన్యవాదాలు తెలిపారు.

అంగన్వాడీ సేవలను వినియోగించుకోండి

ప్రజాశక్తి -కంచరపాలెం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని 51వ వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ అన్నారు. సోమవారం గాంధీనగర్ అంగన్వాడీ కేంద్రంలో జన్ భాగీ దారీ కార్యక్రమం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతోపాటు ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తారన్నారు.ఐసిడిఎస్ మర్రిపాలెం సూపర్ వైజర్ .జెటిఎన్ జ్యోతి, అంగన్వాడీ టీచర్ మౌలాబీబీ, మహిళా పోలీసు వరలక్ష్మి, ఎఎన్ ఎం స్రవంతి, ఆశ వర్కర్ కనక మహాలక్ష్మి పాల్గొన్నారు.ట

సమస్యలపై ఎంపిడిఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి -పద్మనాభం: మండల కేంద్రంలో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నా పట్టించుకునే దిక్కులేదని గ్రామానికి చెందిన ఇద్దరు యువకులుహంస మహేష్, కాల శ్రీనివాసరావు సోమవారం స్పందనలో ఎంపిడిఒకు ఫిర్యాదు చేశారు. అచ్చుకునుపాలెం, ఇసుకలపాలెంలో డ్రైనేజీలు పూడుకుపోయాయని, దీంతో మురుగునీరు రోడ్లపై ప్రవహించి, దుర్గంధం దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని వివరించారు. రెండు మూడునెలలకోసారైనా కాలువలను బాగుచేసే పరిస్థితి లేదన్నారు. కల్వర్టు పైపులైను విరిగిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులకు పడుతున్నామన్నారు. ఇసుకలపాలెంలో తాగునీటి ఎద్దడి నెలకొందని, తాగునీటి పైపులైన్ల మరమ్మతులకు ఏడునెలల క్రితం ఫిర్యాదు చేసినా చర్యల్లేవన్నారు. వీధిదీపాలు ఏర్పాటు చేయాలని కోరారు.

బిఆర్‌టిఎస్ పనుల అడ్డగింత

ప్రజాశక్తి- సింహాచలం: పరిహారం చెల్లించకుండా బిఆర్‌టిఎస్ రోడ్డు పనులను చేపట్టడంపై గోశాల వద్ద తెలుగు యువత అధికార ప్రతినిధి సత్తివాడ శంకరరావు, వైసిపి నేత ఎర్రవరం బాబు, వార్డు కార్పొరేటర్ పివి. నరసింహం ఆధ్వర్యంలో స్థానికులు అడ్డుకున్నారు. తాము అభివృధికి అడ్డంకి కాదని, కానీ కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నిర్వాసితులకు పరిహారం చెల్లించకుండా పనులు చేపట్టడం సరికాదని జివిఎంసి అధికారులను అడ్డుకున్నారు. ముందుగా అధికారులు వెనక్కు తగ్గినప్పటికీ, తర్వాత పోలీసుల రక్షణలో పనులు చేపట్టడంపై నిర్వాసితులు, నేతలు ఆందోళన వ్యక్తం చేశారు.

స్పందనలో ఐదు వినతులు

ప్రజాశక్తి- విశాఖపట్నం : జ్ఞానాపురంలోని జివిఎంసి ఐదో జోన్ కార్యాలయంలో సోమవారం జెడ్‌సి ఆర్‌జివి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందనలో ఐదు వినతులు వచ్చాయి. రెవెన్యూ విభాగం నుంచి ఒకటి, యుసిడి, ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన రెండేసి వినతులు రాగా, వాటిని పరిశీలించిన జెడ్‌సి కృష్ణ, పరిష్కారానికి సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఎఎంహెచ్ఒ డాక్టర్ ఎ.సునీల్‌కుమార్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

లారీ ఢీకొని మహిళ దుర్మరణం

ప్రజాశక్తి-ఉక్కునగరం : అగనంపూడి సమీపంలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో జి లౌక్య సాయిప్రసన్న అనే (35) మహిళ మృతి చెందింది. మింది గ్రామానికి చెందిన ఈ మహిళ చికిత్స నిమిత్తం అగనంపూడి వైపు స్కూటీపై వెళ్తుండగా, వెనుకనుంచి వచ్చిన లారీ ఢీకొనడంతో తీవ్రగాయాలపాలైంది. అగనంపూడి హాస్పిటల్‌లో ప్రథమ చికిత్స అనంతరం 108లో కిమ్స్ ఐకాన్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. మృతురాలి భర్త జి.రవికుమార్ షిప్‌యార్డ్‌లో కాంట్రాక్ట్ లేబర్‌గా పనిచేస్తున్నాడు. రిషిక అనే కుమార్తె ఉంది. దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి కెజిహెచ్‌కు తరలించారు.

నీట్‌లో రాణించిన నవోదయ విద్యార్థినులు

ప్రజాశక్తి-పిఎం.పాలెం : నీట్ ఫలితాల్లో కొమ్మాది జవహర్ నవోదయ విద్యాలయ విద్యార్థినులు సత్తాచాటారు. పాఠశాల విద్యార్థినులు దారపు రెడ్డి సాయివర్షిత, రొంగలి అలేఖ్యశ్రీ మంచి ర్యాంకులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.సంజయ్ తెలిపారు. దారపురెడ్డి సాయివర్షిత 17101(కేటగిరీ రాంకు) పొందగా, రొంగలి అలేఖ్య శ్రీ 47714 కేటగిరి రాంకును పొంది ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు పొందే అవకాశం సాధించడం అభినందనీయమన్నారు. వీరిద్దరూ కొమ్మాది నవోదయలోనే పన్నెండవ తరగతి ఫలితాలలో టాపర్స్‌గా నిలవడమే కాకుండా, నీట్ పరీక్షలలో సైతం ఉత్తమ ఫలితాలను సాధించడంపై ప్రిన్సిపల్‌తోపాటు ఉపాధ్యాయ బృందం అభినందించింది.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అంగన్వాడీ చిన్నారులతో కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార: జివిఎంసి 48వ వార్డులో రూ.1.07కోట్లతో న్యూ శ్రీనివాసనగర్, శివలింగపురం, ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్, సిసి రోడ్లు, మెట్లు, డ్రైనేజీ పనులకు సోమవారం వార్డు వైసిపి ఇన్‌ఛార్జి నీలి రవి ఆధ్వర్యంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిఇఇ భరణి కుమార్, ఎఇ అర్జున, 48వ వార్డు నాయకులు కర్రి రామారెడ్డి, వసంతల అప్పారావు, రుత్తల రాంబాబు, జాగరపు అప్పారావు, వర్క్ ఇన్స్పెక్టర్ నర్సింగ్, పాల్గొన్నారు.

47వ వార్డులో గడపగడపకూ...

సీతమ్మధార : 47వ వార్డు రాంజీ ఎస్టేట్-1, కప్పారాడ ప్రాంతంలో స్థానిక కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్‌క్యాప్ రాష్ట్ర చైర్మన్ కె.కె రాజు ఇంటింటా పర్యటించి సంక్షేమ పథకాలపై ఆరాతీసి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లగా భావించి, రాష్ట్ర పురోభివృద్ధికి శ్రమిస్తున్న సిఎం జగన్‌కు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. వార్డు నాయకులు వసంతల అప్పారావు, సచివాలయ సిబ్బంది, జివిఎంసి అధికారులు పాల్గొన్నారు.

గోరుముద్ద అమలు పరిశీలన

42వ వార్డు న్యూకాలనీ జివిఎంసి ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం అమలును వైసిపి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజు పరిశీలించారు. భోజన రుచి, నాణ్యతపై పిల్లలను అడిగి తెలుసుకున్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి- సీతమ్మధార : ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కె కె రాజు సోమవారం ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. పలు అర్జీలను అక్కడికక్కడేపరిష్కరించారు.మరికొన్ని సమస్యలపై సంబంధిత అధికారులకు రిఫర్ చేసి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఇళ్లు, ఇళ్లపట్టాలు, పింఛన్ల తదితర వ్యక్తిగత సమస్యలపై అధికంగా వినతులు వచ్చాయి.

మానవతావాది రమణమూర్తి

మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ

రమణమూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంవిఎస్ శర్మ, జగ్గునాయుడు

ప్రజాశక్తి- సీతమ్మధార : వార్వా, నివాస్ సంఘం అక్కయ్యపాలెం నాయకులు కొండవలస వెంకటరమణ మూర్తి గొప్ప మానవతావాదని మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ కొనియాడారు. సోమవారం శంకరమఠం 80అడుగుల రోడ్డులోని కొండవలస ఇంటి వద్ద వార్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.బి.గణేష్ అధ్యక్షతన రమణమూర్తి సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎల్ఐసి ఉద్యోగిగా తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ, ఉద్యోగుల హక్కులకోసం, ఎల్ఐసి పరిరక్షణకు రమణమూర్తి ఎనలేని సేవలందించారన్నారు. యూనియన్‌లో సాధారణ సభ్యుడిగా చేరి యూనియన్ నాయకత్వ బాధ్యతలు చేపట్టేస్థాయికి ఎదిగారన్నారు అక్కయ్యపాలెంలో వార్వా, నివాస్ సంఘంలో చేరి ఉద్యోగుల సమస్యలపైనే కాకుండా మధ్యతరగతి ప్రజల సమస్యలపై పోరాడారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్ధుల గెలుపునకు కృషి చేసారని గుర్తుచేసారు. రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఆస్తి, చెత్తపన్నుకు వ్యతిరేక ఉద్యమాల్లో భాగస్వాములయ్యారన్నారు. మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా గళమెత్తారన్నారు.. సిపిఎం అభిమానిగాస్థానిక ప్రజలకు అనేక రూపాల్లో సేవలందించారన్నారు. ఆయన మరణం వార్వా, నివాస్ సంఘాలకే కాకుండా మధ్యతరగతి ఉద్యోగులకు, ఎల్ఐసి కూడా తీవ్రలోటని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎఐఐఇఎ యూనియన్ నాయకులు వరప్రసాద్, కామేశ్వరి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, 78వవార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, వార్వా, నివాస్ నాయకులు పి.నారాయణమూర్తి, ప్రకాశరావు, లక్ష్మీపతి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఎసిపిగా రఘునాథరావు

కె.రాజును కలిసిన రఘునాథరావు

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి ఐదవ జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా రఘునాథరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు మధురవాడ ఎసిపిగా పనిచేస్తూ, బదిలీపై వచ్చారు. ఫోటో, ఎం ఇ ఓ,2 జయ ప్రద ను అభినందిస్తున్న యు టి ఎఫ్ నాయకులు బాధ్యతలు స్వీకరించిన తర్వాత వైసిపి ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె.రాజును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చించి అందజేశారు

డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ఎస్‌విఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2033-24 విద్యా సంవత్సరంలో బిఎ, బికామ్, బిఎస్ గ్రూపుల్లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల తెలిపారు..ఇంటర్మీడియట్ తత్సమాన విద్యార్హత కలిగిన వారు, ఈ నెల 19 నుంచి 24లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని, 26 నుంచి 30 వరకు వెబ్‌ఆప్షన్లు ఎంపిక చేసుకోవచ్చన్నారు విద్యార్ధుల సౌకర్యార్ధం దరఖాస్తు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేపట్టేందుకు కళాశాలలో ప్రత్యేక హెల్ప్ లైన్ డెస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. తమ కళాశాలలో ప్రవేశం పొందగోరే విద్యార్ధులు టెన్త్, ఇంటర్ మార్క్స్ మెమోలు, 6 వ తరగతి నుంచి స్టడీ సర్టిఫికేట్, కుల ధ్రువీకరణ పత్రం, విద్యార్ధి ఆధార్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో కళాశాలకు వచ్చి లేదా సమీపంలో ఉన్న నెట్ సెంటర్‌లో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9246639197, 9989937370, 9948632130 ఫోన్ నంబర్లకు సంప్రదించాలని సూచించారు

విద్యుత్ ఛార్జీలను తగ్గించకుంటే ఉద్యమం ఉధృతం!

ట్రూఅప్ సర్దుబాటు పేరుతో విద్యుత్ ఛార్జీల పెంపు, విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్‌మీటర్లు అమర్చాలన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద నిరసన ఆందోళనలు, ధర్నాలు చేపట్టారు. సంబంధిత అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలను పక్కరాష్ట్రాల్లోనూ వ్యతిరేకిస్తుంటే, జగన్ ప్రభుత్వం మాత్రం అమలు చేయడంలో ఉత్సాహం చూపడంపై మండిపడ్డారు. విద్యుత్ ఆందోళనలతో గత ప్రభుత్వాలకు పట్టిన గతే వైసిపి తప్పదని హెచ్చరిస్తున్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ల వద్ద ధర్నా

విద్యుత్ శాఖాధికారులకు వినతులు అందజేత

ప్రజాశక్తి విలేకర్ల యంత్రాంగం)

ములగాడ : పెంచిన కరెంటు ఛార్జీలు తగ్గించాలన్న డిమాండ్‌తో సిపిఎం మల్కాపురం జోన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్తు సబ్‌స్టేషన్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మరడాన జగ్గునాయుడు మాట్లాడుతూ, శ్లాబుల మార్పుతో గతేడాది రాష్ట్ర ప్రజలపై రూ.1400కోట్ల భారం వేసిన వైసిపి ప్రభుత్వం, ఇపుడు సర్దుబాటు, ట్రూఅప్ చార్జీల పేరుతో ఛార్జీల వడ్డనకు సిద్ధపడడం దుర్మార్గమన్నారు. పదేళ్ల క్రితం వాడిన కరెంటుకు ఇపుడు ఫిక్స్‌డ్, కస్టమర్, సర్ ఛార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు ఛార్జీల వసూళ్ల ఏమిటో అంతుపట్టడం లేదన్నారు. సిపిఎం జోన్ కార్యదర్శి పి.పైడిరాజు నాయకులు కె.పెంటారావు, పిసిని రామారావు, వి.బాబురావు, యల్ కృష్ణ, ఎ.సత్యారావు పి.వి.భాస్కరరావు, గంటా సత్యనారాయణ, ఎస్ .వాసు గణేష్, రాజేష్, శ్రీను, జి.నరేష్, హరి, ఎస్.రాజు, ఎస్ సత్యనారాయణ పాల్గొన్నారు.

మధురవాడ : విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ సిపిఎం మధురవాడ జోన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎపిఇపిడిసిఎల్ డివిజనల్ కార్యాలయంవద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ, పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు.. ఈ సందర్భంగా సిపిఎం జోన్ కమిటీ కార్యదర్శి అప్పలరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, మోడీ మెప్పు కోసం రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం వ్యవహరించడం దుర్మార్గమన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడానికే అన్నట్లు పనిచేస్తున్నారన్నారు. నెలసరి 200 యూనిట్లులోపు వాడకానికి ఉచిత విద్యుత్ హామీకి మంగళం పాడేయడమే కాకుండా, స్మార్ట్‌మీటర్లతో దోపిడికి సిద్ధపడడం దుర్మార్గమన్నారు. మండుటెండల ఉక్కపోత, అప్రకటిత విద్యుత్‌కోతతో ప్రజలు అల్లాడుతుంటే, విద్యుత్‌ఛార్జీలభారం మోపడం దుర్మార్గమన్నారు. సిపిఎం నాయకులు పి రాజు కుమార్, డి కొండమ్మ, జి.కిరణ్, కె. నారాయణ, ఎస్ ప్రసాద్, డి తులసి, చంద్ర కళ, బి ప్రసాద్ పాల్గొన్నారు.

గాజువాక.: పెంచిన విద్యుత్ ఛార్జీల తగ్గింపు, స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు యోచనను విరమించుకోకుంటే ప్రజా ఉద్యమం తప్పదని సిపిఎం గాజువాక జోన్ కార్యదర్శి ఎం రాంబాబు వైసిపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం గాజువాక సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం జోన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా రాంబాబు, సిపిఎం సీనియర్ నేత పివైవి రమణారావు మాట్లాడుతూ గృహ, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు బిగించాలన్న కేంద్రం ఆదేశాలకు అమలు చేసేందుకు రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం తహతహలాడిపోవడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు ఎ.లోకేష్, జి.లక్ష్మి, వై లక్ష్మణరావు, కెపి. కుమార్, ఆర్ స్వర్ణలత, కె. సంతోషం పాల్గొన్నారు.

కంచరపాలెం : పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు,స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో పైడిమాంబ గుడి దరి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించి, డిఇకి వినతిపత్రం అందజేశారు. ధర్నాను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు బి. పద్మ మాట్లాడుతూ 2014లో వాడుకున్న కరెంటుకు ఇపుడు యూనిట్‌కు 20 పైసలు, 2021 మే నెలలో వాడిన విద్యుత్తుకు మరో 20 పైసలు, 2023 ఏప్రిల్ నెలలో వినియోగించిన విద్యుత్తు యూనిట్‌కు మరో 40 పైసలు వెరశి ఒక్కో యూనిట్‌పై 80 పైసలు అదనపు ఛార్జీల భారం వేయడం దుర్మార్గమన్నారు. బిజెపి తీసుకొచ్చిన కొత్త విద్యుత్ చట్టాన్ని మిగతా రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నా, మన రాష్ట్ర ప్రభుత్వం తుచ తప్పకుండా అమలుకు సిద్ధపడడం శోచనీయమన్నారు. దీనిపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారుజోన్ నాయకులు ఎస్.సోమేశ్వర రావు, ఎం. ఈశ్వరరావు, ఓ. అప్పారావు, పి. వెంకటరావు, ఎ. పుష్ప, ఎ.మోహనరావు, నరసింగరావు, కె.సుధాకర్, కల్యాణి, శారదా, సిహెచ్.సుమిత్ర పాల్గొన్నారు.

ఆరిలోవ : గృహ, వాణిజ్య విద్యుత్ వినియోగదారులపై సర్దుబాటు పేరుతో ఛార్జీల పెంపు, స్మార్ట మీటర్లు ఏర్పాటును రద్దు చేయాలని కోరుతూ సిపిఎం ఆరిలోవ జోన్ ఆధ్వర్యంలో సోమవారం ఆరిలోవ, విశాలాక్షినగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ల వద్ద ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం నేత వి.నరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్ భారాలు వేయమని హామీతో అధికారంలోకి వచ్చిన వైసిపి

పెందుర్తిలో ఆందోళన చేస్తున్న సిపిఎం, ప్రజాసంఘాల నేతలు

ప్రభుత్వం ఫిక్స్‌డ్ ఛార్జీలు, కస్టమర్, సర్‌చార్జీలు, విద్యుత్ సుంకం, సర్దుబాటు చార్జీల పేరుతో దొడ్డిదారిన ప్రజల నడ్డివిరచడం దుర్మార్గమన్నారు.పెంచిన విద్యుత్ ఛార్జీలను రద్దు చేయకుంటే మరిన్ని పోరాటాలకు సిపిఎం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. అనంతరం ఆరిలోవ, విశాలాక్షినగర్ విద్యుత శాఖ ఎఇలకు వినతి పత్రాలు అందజేసారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి.శంకరరావు, డి.నాగరాజు, ఎస్.గౌరమ్మ, సూర్యనారాయణ, వై.అప్పారావు పాల్గొన్నారు.

గోపాలపట్నం : విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ స్థానిక ఎపి ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకుడు బలివాడ వెంకటరావు మాట్లాడుతూ బిజెపి విద్యుత్ సంస్కరణలు అమలులో భాగంగా జగన్ సర్కారు విద్యుత్ ఛార్జీలను పెంచుకుంటూ పోతోందన్నారు. 2014-2019 మధ్య వాడిన విద్యుత్తుకు ఇపుడు ట్రూ అప్ ఛార్జీలు పేరుతో భారం మోపడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో సిపిఎం నేతలు పి.సత్యనారాయణ, ఎం వి ప్రసాద్ రావు, పి అనసూయ, కార్యకర్తలు పాల్గొన్నారు

వడ్లపూడి సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న స్టీల్ డివిజన్ నేతలు

ఉక్కునగరం: రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచిన విద్యుత్ ఛార్జీలు, స్మార్ట్‌మీటర్లు పెట్టే యోచనను వెంటనే విరమించుకోకుంటే ప్రజా ఉద్యమం ఉధృతం చేస్తామనిసిపిఎం స్టీల్ డివిజన్ కార్యదర్శి పి శ్రీనివాసరాజు హెచ్చరించారు. వడ్లపూడి సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం స్టీల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ, ఎపుడో వాడిన కరెంట్‌కు ఇపుడు ఛార్జీలు వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. అక్రమ ఛార్జీలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం స్టీల్ డివిజన్ కమిటీ నేత జె. అయోధ్యరామ్, వైటి. దాస్, నీలకంఠరావు, మరిడియ్య, స్థానిక నాయకులు కె.వీరస్వామి, జగ్గారావు, సంతోష్ కుమార్ రాజు, అప్పలరాజు, సూరిబాబు, పూర్ణచంద్రరావు, సూరిబాబు, డిఎస్‌విఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు

ఆనందపురం : పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గింపు, స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు ఆలోచన విరమించుకోవాలని ఆనందపురం సబ్ స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఎన్నికల ముందు వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీకి, తర్వాత అమలుకు పొంతన లేదని, కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు చేస్తూ ప్రజలకు విద్యుత్ ఛార్జీల భారం వేయడం దుర్మార్గమన్నారు. పెంచిన ఛార్జీలు ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరించారు.కార్యక్రమంలో సిపిఎం నేతలు నాగరాణి , నర్సింగరావు పాల్గొన్నారు

పెదగంట్యాడ (గాజువాక) :విద్యుత్ ఛార్జీల పెంపు, స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును నిరసిస్తూ పెదగంట్యాడ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సిపిఎం సీనియర్ నేత ఎన్ రామారావు మాట్లాడుతూ కేంద్ర విద్యుత్ సంస్కరణలను పక్కనున్న తెలంగాణ రాష్ట్రం వ్యతిరేకిస్తూ, జగన్ ప్రభుత్వం అమలుకు ఉపక్రమించడం దుర్మార్గమన్నారు. విద్యుత్ చార్జీలు పెంచితే గత ప్రభుత్వాలకు పట్టిన గతి తప్పదని హెచ్చరించారు. సిపిఎం స్టీల్ జోన్ నాయకులు కొవిరి అప్పలరాజు, బైరెడ్డి గురప్ప, నమ్మి రమణ, జి శ్రీనివాస్, కణితి అప్పలరాజు, కంబాల మహేష్, ఉమ్మడి సోమేష్, మొల్లి పైడిరాజు, ఎరిపిల్లి ప్రతాప్, చోడి పిల్లి ప్రసాద్, ఆర్ టి రాజు, బి సింహాచలం పాల్గొన్నారు.

పెందుర్తి :పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని పెందుర్తి కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.. సిపిఎం కార్యదర్శి బి. రమణి మాట్లాడుతూ అడగని పథకాలను వచ్చి, వాటికి నిధులు సమకూర్చుకోవడం కోసం ఇలా లేనిపోని భారాలతో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. రానున్న రోజుల్లో వైసిపి ప్రభుత్వంపై తిరగబడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు శంకరరావు, అప్పలనాయుడు,ఐద్వా నేతలు పాల్గొన్నారు

కలెక్టరేట్ : సిపిఎం జగదాంబ జోన్ కమిటీ ఆధ్వర్యాన గ్రీన్ పార్క్ హోటల్ ఎదురుగా ఉన్న విద్యుత్తు కార్యాలయం వద్ద లాంతరు పట్టుకొని, భారీ విద్యుత్ బిల్లును ప్రదర్శిస్తూ నిరసన చేపట్టారు. సిపిఎం జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, నాయకులు వై.రాజు, జగదాంబ జోన్ సిఐటియు నాయకులు చంద్రమౌళి, డివైఎఫ్ఐ నాయకులు సంతోష్ కుమార్, గణేష్ కుమార్, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు కె. నరసింహారావు, ముఠా కళాసీలు పాల్గొన్నారు.

టౌన్ కొత్త రోడ్డు అసిస్టెంట్ ఎలక్ట్రికల్ ఆఫీస్ ఎదుట సిపిఎం ఆధ్వర్యాన ధర్నా నిర్వహించారు.

కంచరపాలెం సబ్‌స్టేషన్ వద్ద సిపిఎం నేతల ధర్నా

గోపాలపట్నంలో నినాదాలు చేస్తున్న సిపిఎం నేతలు

గ్రీన్‌పార్క్ హోటల్ వద్ద లాంతర్లతో సిపిఎం నేతల నిరసన

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరుచేయాలి

తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి- మునగపాక రూరల్

కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేసి ఆదుకోవాలని ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి ఏ బాలకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం కౌలు రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ మండలంలో నూటికి 70 శాతం మంది పైగా కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారన్నారు. 2019 సంవత్సరంలో సిసిఆర్సి చట్టంలో భూ యజమాని ఆమోదంతో గుర్తింపు కార్డులు ఇవ్వాలనే నిబంధనతో నూటికి పది మందికి కూడా గుర్తింపు కార్డులు ఇవ్వలేదని ఆయన వాపోయారు. ఇటీవల కాలంలో కౌలు రైతులు ఆత్మహత్యలు రాష్ట్రంలో పెరిగాయని, దీనికి ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలే కారణమని పేర్కొన్నారు. కౌలు రైతుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా మూడు జాతాలు నిర్వహించి సిసిఎల్ఎకు రాయభారం నిర్వహించామన్నారు. కౌలు రైతులు అందరికీ భూ యజమానితో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంట రుణాలు, ఇన్సూరెన్స్, పంట నష్ట పరిహారం, ఈక్రాప్ నమోదు, రైతు భరోసా తదితర ప్రోత్సాహకాలు కౌలు రైతులకు అందించాలని కోరారు. అనంతరం తహశీల్దారు ప్రకాష్‌రావుకు వినతిపత్రం, కౌలు గుర్తింపు కార్డులకు దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, సిఐటియు నాయకులు వివి. శ్రీనివాసరావు, ఎస్ బ్రహ్మాజీ, కౌలు రైతు సంఘం నాయకులు టెక్కలి జగ్గప్పారావు, కౌలు రైతులు వెలగా సంజీవరావు, వేగి శివ, పెంటకోట సత్యనారాయణ, వేగి కృష్ణ, పెంటకోట సాయిరాం, పెంటకోట వెంకట్, ఆడారి సత్యనారాయణ, వెలగా బుజ్జిబాబు పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కౌలు రైతులు

మాట్లాడుతున్న తహశీల్దారు రాణి అమ్మాజీ

సచివాలయాల్లోనే కుల, ఆదాయ ధ్రువ పత్రాలు

ప్రజాశక్తి - యలమంచిలి

కుల, ఆదాయ, జనన, మరణ, వివాహ మొదలైన ధ్రువ పత్రాల కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఆయా ప్రాంతాల్లో ఉండే వాలంటీర్ల ద్వారా సచివాలయ పరిధిలోనే వాటిని పొందే విధంగా కార్యాచరణ రూపొందించడం జరిగిందని తహశీల్దార్ రాణీ అమ్మాజీ తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన 'జగనన్న సురక్ష' వాలంటీర్లకు విధివిధానాలు గురించి వివరించే కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మ్యుటేషన్, ఆధార్ అనుంధానం, పంట సాగు మొదలైన అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలు సచివాలయం పరిధిలోనే పొందే విధి విధానాలు రూపొందించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమానికి మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపు వెంకటగుప్తా అధ్యక్షత వహించగా డిప్యూటీ తహశీల్దార్ ఆచారి కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో దాసరి కుమార్ మరికొంతమంది లేవనెత్తిన సందేహాలకు రెవెన్యూ సిబ్బంది పరిష్కార మార్గాలు వివరించారు. అధిక సంఖ్యలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వీధి కుక్కల నివారణకు చర్యలు

ప్రజాశక్తి- కె.కోటపాడు

గ్రామంలో వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకున్నట్లు మండలంలోని చౌడువాడ గ్రామ సర్పంచి దాడి ఎరుకు నాయుడు, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నక్క రామనాయుడు తెలిపారు. సోమవారం ఆ గ్రామ సచివాలయం వద్ద తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల పిచ్చికుక్క గ్రామంలో పలువురు చిన్నారులు, వృద్ధులను గాయపరచినందున, వాటిని నివారించడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఊర కుక్కలు గ్రామంలో ఎక్కడ కనిపించినా వాటిని బంధించి వేరే ప్రాంతంలో విడిచిపెట్టడం జరుగుతుందన్నారు. ఊర కుక్కలు గ్రామంలో కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఊర కుక్కలు ఎక్కడైనా ఎదురుపడి అరిస్తే పరిగెత్తరాదని, వెంటనే కూర్చుండి పోవాలని సూచించారు. ఒకవేళ ప్రమాదవశాత్తు కుక్క కాటు వేసినట్లయితే గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాక్సిన్ వేయించుకోవాలని కోరారు.

ఘనంగా బండారు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-సబ్బవరం

మాజీ మంత్రి, పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బండారు సత్యనారాయణ మూర్తి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. పరవాడ మండలం వెన్నలపాలెం బండారు స్వగ్రామంలో జరిగిన జన్మదిన వేడుకలలో నియోజకవర్గ స్థాయి టీడీపీ నాయకులు పాల్గొని బండారుకు పూలగుచ్ఛాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబ్బవరం మండలం మొగలిపురంకు చెందిన టీడీపీ నేత గండి రవి కుమార్, తమరాన బంగారు నాయుడు సుఖవాసి అజయ్ (బుజ్జి), బైలపూడి సత్యం, అంగటి నాని భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంచిపెట్టారు. బండారుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో టీడీపీ నేతలు దాసరి వెంకట రమణ, అక్కిరెడ్డి దుర్గి నాయుడు, శీరం అప్పలరాజు, బొబ్బరి కన్నారావు, దాడి లావణ్య కన్నం నాయుడు, బొండా రాజు, వంగలపూడి సంతోష్ బాబు, పలువురు సీనియర్ నేతలు, అభిమానులు ఉన్నారు.



బండారుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నేతలు

ఎంపీ సత్యవతికి వినతిపత్రం ఇస్తున్న నరేంద్రపురం గ్రామస్తులు

సమస్యలను పరిష్కరించాలని ఎంపీకి వినతి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని నరేంద్రపురం గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని సోమవారం అనకాపల్లి ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతిని ఆ గ్రామస్తులు కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామ రామాలయం నుంచి నూకాలమ్మ అమ్మవారి ఆలయం మీదుగా చెర్లోపాలెం వెళ్లే రోడ్డు మంజూరు చేయాలని కోరారు. గ్రామంలో జియో టవర్‌ను ఏర్పాటు చేసి నెట్ సదుపాయం మెరుగుపరచాలన్నారు. కార్యక్రమంలో మునగపాక వైస్ ఎంపిపీ బోజా శ్రీనివాసరావు, రావి శోభన్ బాబు, గ్రామ పెద్దలు బొడ్డేడ రాము, రావి నాయుడు, ఎస్ శ్యామ్, బి శ్రీను, రావి అప్పారావు, బోరపు మాణిక్యం, కర్రి నాగేశ్వరరావు, ఎస్ సత్యరావు, బోరపు నానాజీ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రంలో లస్సీ పంపిణీ

ప్రజాశక్తి -కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం జంక్షన్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రం వద్ద సోమవారం లస్సీ పంపిణీ చేశారు. దొమాదుల మెహన్ కుమార్ జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు లస్సీని అందజేశారు. ఈ కార్యక్రమంలో శివ, సంఘ సేవకులు పిల్లి అప్పారావు, స్థానికులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్లు మంజూరు

ప్రజాశక్తి-అనకాపల్లి : అర్హత ఉన్న వారందరికీ ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అధికారులను ఆదేశించారు. అనకాపల్లి మండలం శంకరం గ్రామంలో సర్పంచ్ పసుపులేటి లక్ష్మీరామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ప్రభుత్వ నుంచి వివిధ పథకాలు అందుకున్న లబ్ధిదారులకు మంత్రి అమర్నాథ్ లబ్ధి పత్రాలను అందజేశారు. స్థానికులు కాలువలు, మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. కాలువల నిర్మాణానికి రూ.15 లక్షలు మంజూరు చేస్తున్నట్టు మంత్రి ప్రకటించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి, వెంటనే శాశ్వత భవనానికి స్థలం కేటాయిస్తే నిధులు మంజూరు చేస్తామని తహశీల్దారుకు సూచించారు. తమకు దోబీఖానా నిర్మించాలని రజకులు కోరారు. దీనికి రూ.5 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్టు మంత్రి ప్రకటించారు. ఆయన వెంట ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసిపి నాయకులు ఉన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్

ఫార్మా కాలుష్యంపై విచారణ

స్పందన ఫిర్యాదుకు అధికారుల చర్యలు

రాంకీ తవ్విన చెరువు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - పరవాడ

ఫార్మాసిటీలో రాంకీ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా తానాం సమీపంలో వ్యర్థ జలాల కోసం నిర్మించిన పాండ్‌పై సోమవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ నాగేంద్ర రెడ్డి విచారణ చేపట్టారు. రాంకీ నిర్మించిన పాండ్‌పై గతంలో స్పందనలో కలెక్టర్‌కు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ పిర్యాదు చేసిన విషయం విధితమే. ఈ పాండ్‌ను పూడ్చి వేయాలని కలెక్టర్, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆర్డర్ ఇచ్చినా సంబంధించిన అధికారులుగాని, రాంకీ యాజమాన్యం కాని పూడ్చి వేయలేదని నాడు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో సోమవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నాగేంద్రరెడ్డి, ఏఈ శ్రీనివాసరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సైంటిస్ట్ శ్రీరామ్ సంబంధిత ప్రాంతాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఫార్మా పరిశ్రమల రసాయనిక వ్యర్థ జలాలు కాలువలో వస్తున్నాయని గుర్తించినట్లు ఈఈ తెలిపారు. పది రోజుల్లో రాంకీ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి తదుపరి విచారణ చేసి సమగ్రంగా చర్యలు చేపడతానని ఈఈ హామీ ఇచ్చారు. కొత్తగా బాధ్యతలు చేపట్టానని, వీటిపై పూర్తిగా అధ్యయనం చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి పైల జగన్నాథరావు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తయిన వెంటనే బిల్లులు

ప్రజాశక్తి-చోడవరం

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తయిన వెంటనే బిల్లులు చెల్లించడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గాడి కాసు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇందులో ధర్మశ్రీ మాట్లాడుతూ గడపగడప కార్యక్రమాల్లో వివిధ గ్రామాల్లో అభివద్ధి కార్యక్రమాల కోసం నిధులు మంజూరు చేశామన్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పూర్తయిన పనులకు పేమెంట్లు జరిగాయని, మిగతావారు కూడా పనులు పూర్తి చేయాలని నిధులు కొరత లేకుండా వెంటనే పేమెంట్లు జరుగుతాయని చెప్పారు. పనులు చేయడానికి సిమెంటు కొరత ఉందని సభ్యులు సమావేశంలో తెలిపారు. ఎస్టిమేట్‌కు మించి పనులు చేస్తుండడంతో కాంట్రాక్టు లాసులు వస్తున్నాయని చైర్మన్ ఏడువక సత్యారావు సభలో తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు అంతరాయం లేకుండా గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు చూడాలని ఎమ్మెల్యే కోరారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు కావలసిన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారిని వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బి తిరుమల బాబు, వైఎస్ ఎంపీపీలు బుద్ధ గంగరాజు, బైన కుమారి ఈశ్వరరావు వివిధ శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఓటరు నమోదులో జాగ్రత్తలపై సమావేశం

ప్రజాశక్తి-పరవాడ

రానున్న 2024 సాధారణ ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని ఓటర్ నమోదులో తీసుకోవలసిన జాగ్రత్తలపై విశాఖపట్నం ఆర్డిఓ, ఎన్నికల రిటర్న్ అధికారి హుస్సేన్ సాహెబ్ సోమవారం పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని పెందుర్తి, సబ్బవరం, పరవాడ, పెదగంట్యాడ తహశీల్దార్లు శ్యామ్, సత్యనారాయణ, కనకారావు, రమాదేవి, ఎంపీడీవోలు, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు, బిఎల్వోలు తదితరులకు ట్రైనింగ్ జూన్ 1 నుండి జూలై 21 లోపు, బిఎల్ఓలు ఇంటింటి వెరిఫికేషన్ చేయడానికి జూలై 21 నుండి ఆగస్టు 21 వరకు, ఎరేంజ్మెంట్ పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయుటకు ఆగస్టు 22 నుండి సెప్టెంబర్ 29 వరకు, ఫార్మేట్ ప్రిపరేషన్ చేయడానికి సెప్టెంబర్ 30 నుండి అక్టోబరు 16 వరకు, మార్పులు చేర్పులకు అక్టోబర్ 17 నుండి నవంబర్ 30 వరకు. ఓటర్లను తొలగింపునకు డిసెంబర్ 26, ఓటర్ లిస్టులో చెకింగ్ చేసి మరియు కమిషన్‌కు పంపి పబ్లిసింగు చేయుటకు 2024 జనవరి 1, ఎన్నికల కమిషన్ తుది ఓటర్ లిస్ట్ పబ్లిషింగ్ చేయుటకు 2024 జనవరి 5 వరకు తేదీలు నిర్ణయించినట్లు తెలిపారు.

వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నేత, పారిశుధ్య కార్మికులు

సమస్యలపై దుడ్డుపాలెం పారిశుధ్య కార్మికుల వినతి

ప్రజాశక్తి-చోడవరం

మండలంలోని దుడ్డుపాలెం గ్రామంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం ఎండిఓకి వినతి పత్రం అందజేశారు. ప్రతినెల జీతాలు రూ.6000 చొప్పున ఇవ్వాల్సి ఉండగా పంచాయతీ కార్మికులు జి.చెల్లెమ్మ, గెడ్డన్నకు 2022 జనవరి నుండి 2023 జనవరి వరకు బకాయి ఉందని తెలిపారు. ఏప్రిల్ మే నెలల జీతాలు బకాయిలు ఉండిపోవడంతో పంచాయతీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. కావున తక్షణమే పాత బకాయిలు చెల్లించి ఏప్రిల్ మే నెల జీతాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలని, రక్షణ పరికరాలు, పనిముట్లు, యూనిఫాం, సబ్బులు, నూనెలు సకాలంలో ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఎస్వీ నాయుడు, కార్మికులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ఆలయ వద్ద బోరుబావి ఏర్పాటు

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది జగనన్న కాలనీ సమీపంలోని శ్రీకృష్ణ ఆలయం వద్ద జడ్పిటిసి నిధులు రూ.10 లక్షలతో తాగునీటి బోరు ఏర్పాటు చేస్తున్నారు. ఈ మేరకు బోరు నిర్మాణ పనులను సోమవారం జడ్పిటిసి దొండా రాంబాబు ప్రారంభించారు. దాతలు సహాయంతో ఇక్కడ కృష్ణుడి ఆలయాన్ని నిర్మిస్తుండగా అక్కడ జడ్పిటిసి నిధులతో బోరును ఏర్పాటు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నేతల దాకవరపు నాగేశ్వరరావు, కోరుకొండ రమణ, శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వరి విత్తన గుళికలతో లాభసాటి

ప్రజాశక్తి- అనకాపల్లి

వరి విత్తన గుళికలతో అధిక ఉత్పత్తి సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయ శిక్షకులు అప్పలనాయుడు సూచించారు. మండలంలోని వెంకుపాలెం గ్రామంలో సోమవారం పొలంబడి కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వరి విత్తనాలను విత్తన గుళికలుగా తయారు చేయడంపై శిక్షణ ఇచ్చారు. ఖరీఫ్ వరి పంట ఆలస్యంగా నాటుట వలన పంట కోత సమయంలో తుఫానుల వలన పంట నష్టం జరుగుతుందని తెలిపారు. సకాలంలో తొలకరి వర్షాలకు విత్తన గుళికలతో వరి నేరుగా విత్తే విధానం వల్ల ఉత్తమ ఫలితాలను సాధించవచ్చని చెప్పారు. ఇలా తయారుచేసిన విత్తన గుళికలను 25X25 సెంటీమీటర్ దూరంలో ఘనజీవామృతం వేసి వరి విత్తన గుళికలను వేసి పైపాటు మట్టితో కప్పుతూ మొత్తం మడిలో విత్తాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు రైతులు వద్దనుండి సేకరించి ఆర్గానిక్ స్టోర్స్‌కి సరఫరా చేయడానికి సన్నద్ధం చేస్తున్నట్లు మార్కెటింగ్ ట్రైనీ అప్పలరాజు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుక కిట్లు అందజేత

ప్రజాశక్తి - ఆరిలోవ :జివిఎంసి 12వ వార్డు సంతపాలెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను సోమవారం విశాఖ వైసిపి తూర్పు సమన్వయకర్త, విఎంఆర్‌డిఎ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల, వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణితో కలిసి అందజేశారు. అనంతరం దివీస్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటి ఫిల్టర్‌ను ప్రారంభించారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వైసిపి నాయకులు సత్తి మందారెడ్డి, పి.ఐ.బాలరాజు, ముద్దాడ పాపారావు, హుస్సేన్, ఈగల బుజ్జి, సూర్యారావు, మోహన్, రొంగలి శ్రీను పాల్గొన్నారు.

సీతమ్మధార: 42వ వార్డు న్యూకాలనీలోని జివిఎంసి ప్రైమరీ స్కూల్‌లో జగనన్న విద్యాకానుక కిట్లను ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె కె రాజు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి,శ్రీనివాసరావు, హెచ్ఎం శ్రీ దేవి, వార్డు వైసిపి అధ్యక్షులు షేక్ జుబేర్, డైరెక్టర్ ప్రసాద్, యడ్ల శ్రీనివాసరెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

పిడుగుపాటుకు 18 మేకలు మృతి

చనిపోయిన మేకలను పరిశీలిస్తున్న సర్పంచ్, ఎంపిటిసి, పశు వైద్య సిబ్బంది

ప్రజాశక్తి-సబ్బవరం

మండలంలోని అంతకాపల్లి పంచాయతీ శివారు రావలమ్మ పాలెంలో సోమవారం తెల్లవారుజామున భారీ పిడుగుపాటుకు 18 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి. మరో ఆరు మేకలు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్నాయి. బాధితుని కథనం ప్రకారం... కె.కోటపాడు మండలానికి చెందిన సబ్బి రమణ రావలమ్మ పాలెం బీసీ హాస్టల్ వెనుక నివాసం ఉంటూ మేకలు మేపుకుంటున్నాడు. సోమవారం వేకువ జామున కురిసిన అకాల వర్షంతో పిడుగుపాటుకు పాకలో ఉన్న 25 మేకల్లో 18 మృతి చెందగా మరో ఆరు మేకలు కొన ఊపిరితో ఉన్నాయి. దీంతో మేకలు యజమాని రమణ నిరాశ్రయులయ్యారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, ఎంపీటీసీ చొక్కాకుల గోవింద బాధితుడు రమణను పరామర్శించారు.

యాదవ సంఘం అధ్యక్షుడు రూ.10వేలు ఆర్థిక సాయం

ఈ విషయం తెలుసుకున్న అనకాపల్లి జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు బర్రికాన సాయినాధరావు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితుడు రమణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. తక్షణమే రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. రమణ కుటుంబాన్ని ఓదార్చి, పిల్లల చదువులకు ఏదైనా అవసరమైతే ఫోన్ చేయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పల్లా తాతారావు, కొన సోమేశ్వరరావు, కోరాడ శ్రీనివాసరావు, పల్లా కృష్ణ, పల్లా రమణ, పల్లా వెంకటరమణ పాల్గొన్నారు.

'జగనన్న ఆణిముత్యాలు' పురస్కారాలు ప్రదానం

పురస్కారాలు చూపుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి -విలేకర్ల బృందం

పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు పేరిట నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను సోమవారం అందజేశారు.

బుచ్చయ్యపేట : మండలంలోని సీతయ్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన కె.రాజులమ్మకు రూ.3000, ద్వితీయ స్థానంలో ఉన్న రౌతు ఇందుకు రూ.2000, తృతీయ స్థానంలో నిలిచిన అనిల్‌కు రూ.1000 చొప్పున నగదు, ప్రశంసా పత్రాలను జెడ్‌పిటిసి దొండ రాంబాబు, వైసిపి మండల అధ్యక్షులు కొలిమల్ల అచ్చం నాయుడు చేతుల మీదుగా పాఠశాలలో అందజేశారు. అలాగే ఒక్కొక్క విద్యార్థికి జెడ్పిటిసి దొండ రాంబాబు రూ.500 చొప్పున తన సొంత నగదును అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం విష్ణు, పలు గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

మునగపాక రూరల్ : మునగపాక, తోటాడ గ్రామాల్లోని హైస్కూళ్ల విద్యార్థులు, తల్లిదండ్రులకు జగనన్న ఆణిముత్యాల పేరిట సోమవారం ఘన సత్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలు కె.సూర్యనారాయణ, డి.కుమార్, పేరెంట్స్ కమిటీ చైర్మన్లు సూరిశెట్టి భాస్కరరావు, ఆడారి సంతోష్ కుమార్, జెడ్పిటిసి స్వామి సత్యనారాయణ, వైసీపీ మండల కన్వీనర్ ఆడారి గణపతి అచ్చం నాయుడు, పిల్లి అప్పారావు, బొడ్డేడ శ్రీనివాస్, మద్దాల గోవిందు, కాండ్రేగుల వెంకట్ రెడ్డి, పద్మావతి, రామచంద్ర రావు పాల్గొన్నారు.

కశింకోట : కశింకోట డిపిఎన్ బాలురు హైస్కూల్‌లో పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జగనన్న ఆణిముత్యాల పురస్కారాలను వైస్ ఎంపిపి పెంటకోట జ్యోతి చేతుల మీదుగా అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన దోకుల బిందుకు రూ.3వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన కొవ్వాడ మోక్షిత, కరణం రాకేష్ రూ.2వేలు, తృతీయ స్థానంలో నిలిచిన కౌసర్ సుల్తాన్‌కు వెయ్యి రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్ఎం ఆచంట రవి, వైసిపి నాయకులు పెంటకోట శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

గొలుగొండ : మండలంలోని ఏఎల్‌పురం జెడ్పీ హైస్కూల్‌లో జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ లోచల సుజాత, మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడులు విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. చోద్యం స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు రత్నాజీ, వైస్ ఎంపిపి సుర్ల ఆదినారాయణ ప్రోత్సాహకాలు అందజేశారు. జోగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల వైస్ ఎంపీపీ నాగమణి, జక్కు అప్పలస్వామినాయుడు, సర్పంచ్ జువ్వల లక్ష్మి, గొలుగొండ ఉప సర్పంచ్ సేనాపతి రమేష్ పాల్గొన్నారు. గొలుగొండ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సర్పంచ్ కొసపల్లి అప్పారావు, ఉప సర్పంచ్ రమేష్, పాఠశాల కమిటీ చైర్మన్ ద్వారకా రాణి, వైస్ చైర్మన్ నాగేశ్వరరావులు విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.రామకృష్ణ పాల్గొన్నారు.

పురస్కారాలతో కశింకోట పాఠశాల మెరిట్ విద్యార్థులు

కాలుష్య రహిత ఎయిర్ కూలర్ రూపకల్పన

ప్రజాశక్తి-అనకాపల్లి : సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా అతి తక్కువ ఖర్చుతో కాలుష్య రహిత ఎయిర్ కూలర్‌ను డైట్ కళాశాల ప్రాజెక్ట్ ఇంజినీర్ బి.శేషగిరిరావు రూపొందించారు. ఈ పరికరానికి అమర్చిన చిన్న చిన్న మట్టి కుండలు ఒకదానిపై మరొకటి అమర్చి అవి తడవడానికి నీరు వచ్చేలా ఏర్పాటు చేశారు. మట్టి కుండల మధ్యలో ఒక 12ఓల్ట్ మోటార్ వింగ్స్ ఏర్పాటు చెయ్యడం ద్వారా చల్లని గాలిని ఆస్వాదించవచ్చని ప్రాజెక్ట్ ఇంజినీర్ బి. శేషగిరి రావు తెలిపారు. ఈ పరికరం తయారు చెయ్యడానికి కేవలం రూ.600 ఖర్చు చేసినట్టు చెప్పారు. శేషగిరిరావు ఎన్నో రకాల ప్రాజెక్ట్ చేస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ పరికరం రూపొందించడం పట్ల శేషగిరిరావును కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, హెచ్‌ఓడి డాక్టర్ పి పూర్ణ ప్రియ, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు, డీన్ ఎకడమిక్స్ డాక్టర్ కే పార్వతి అభినందించారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి -అనకాపల్లి

అనకాపల్లి - అచ్యుతాపురం రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేసి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని కోరుతూ సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు వినతిపత్రం అందజేశారు. నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు కొనసాగిస్తున్న రోడ్డును మరమ్మతులు చేయకుండా అధికార యంత్రాంగం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. సెజ్‌లో పని చేసే వేలాదిమంది ఉద్యోగులు ప్రయాణిస్తున్న రోడ్ పరిస్థితి ఇంత ఘోరంగా ఉండడం వల్ల వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అక్కడే ఉన్న ఆర్డీవోను, ఆర్డీవోను పిలిచి సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ రోడ్డులో భారీ వాహనాలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరాలశెట్టి సత్యనారాయణ, ఫణీంద్ర కుమార్, ఈశ్వరరావు, వెంకటరావు పాల్గొన్నారు.

గ్రావెల్ అక్రమ తవ్వకాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

గ్రావెల్ అక్రమ తవ్వకాలు, మండలంలోని పెదపాడు గ్రామం వద్ద ఫుట్‌పాత్ బ్రిడ్జిపై నుండి అధిక లోడ్‌తో లారీల్లో గ్రావెల్ తరలింపుపై కలెక్టరేట్ స్పందన కార్యక్రమంలో సోమవారం పెదపాడు సర్పంచ్ జనపరెడ్డి అరుణ, గ్రామ నాయకులు కోరుకొండ ప్రసాద్, జనపరెడ్డి రమేష్ ఫిర్యాదు చేశారు. ఈ నెల 16న ఉదయం 5 గంటలకు కొనకోట నుంచి గ్రావెల్‌ను అధిక బరువుతో తరలిస్తున్న బెంజ్ లారీలపై చర్యలు తీసుకోవాలని స్థానిక తహశీల్దార్‌కి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఉదయం 5 గంటలకు పట్టుకున్న లారీలకు 8.40 గంటలకు వే బిల్లులు తయారు చేయించి వాటిని చూపి విడుదల చేయడంలో గల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. నాలుగు టన్నుల బరువు మోసే కెపాసిటీ గల ఫుట్‌పాత్ బ్రిడ్జిపై 40 టన్నుల బరువు లారీలు ప్రయాణిస్తే బ్రిడ్జి కూలిపోయే పరిస్థితి ఏర్పడనుందని పేర్కొన్నారు. మైనింగ్ అధికారులు, తహశీల్దారు, అక్రమ గ్రావెల్ తరలించే వారితో కుమ్మక్కై లారీలను విడుదల చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై బహిరంగ విచారణ చేపడితే తగిన ఆధారాలతో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

రాకపోకలకు అంతరాయంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మండలంలోని ఎం.జగన్నాధపురం గ్రామంలో పాల కేంద్రం పక్కన నుంచి మిళిపాక గడ్డలోకి మురుగునీరు ప్రవహించడానికి తవించిన పూడికతీత వల్ల వ్యవసాయ పంట పొలాలకు వెళ్లటానికి రాకపోకలు సాగించడానికి అంతరాయం ఏర్పడిందని రైతులు స్పందనలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఆ మార్గం ద్వారా 300 ఎకరాల విస్తీర్ణంలో వారి నాట్లు వేసే సమయం ఆసన్నమైందని తెలిపారు. సదరు భూమికి ఎరువులు పశువుల గెత్తం వేయడానికి ట్రాక్టర్లు రాకపోకలు సాగించడానికి రహదారిపై మట్టి అడ్డంగా ఉండడం వల్ల సమస్యగా మారిందని పేర్కొన్నారు. దీనిపై అధికారులు పట్టించుకోలేదన్నారు. పంట పొలాలకు వెళ్లే రహదారికి అడ్డంగా ఉన్న మట్టిని తరలించి రాకపోకలకు మార్గం చూపించాలని గ్రామానికి చెందిన బుదిరెడ్డి కన్నబాబు అనే రైతు ఫిర్యాదు చేశారు.

పోలవరం ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిన వైసిపి

ప్రజాశక్తి-అనకాపల్లి : పోలవరం ప్రాజెక్టు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉంటే పూర్తయి ఉండేదని, అనకాపల్లి, విశాఖ జిల్లాలో 23.44 టీఎంసీల తాగునీరు 540 గ్రామాలలో 28.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టును వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని టిడిపి నాయకులు కొణతాల వెంకటరావు విమర్శించారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రుల జీవనాడిగా, జాతీయ ప్రాజెక్టుగా గుర్తింపు పొంది విభజనవరంగా రూపుదాల్చి ఎనిమిది సంవత్సరాలు అవుతున్నా ప్రాజెక్టు పనులు పూర్తి కాకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుప్పిలి జగన్, విల్లూరి రమణబాబు, బుద్ధ భువనేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

నర్సీపట్నంలో కేక్‌ను కట్ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి- నర్సీపట్నం టౌన్: స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ సభ్యులు మీసాల సుబ్బన్న కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని తెలిపారు. పెదబొడ్డేపల్లి వద్దాశ్రమంలోని నిరాశ్రాయులకు పండ్లు, రొట్టెలు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

చీడికాడ: మండలంలోని అప్పలరాజుపురం గ్రామంలో శ్రీ లలితా దేవి వృద్ధాశ్రమంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వృద్ధులకు మధ్యాహ్న భోజనం, సరుకులను సంస్థ నిర్వాహకురాలు యాళ్ల లక్ష్మికి అందజేశారు. డిసిసిబి కార్యదర్శి నక్క జోగారావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పరదేశి పాల్గొన్నారు.

పాయకరావుపేట: పాయకరావుపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు జగతా శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ చేశారు. పిసిసి డెలిగేట్ జగతా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మోర్త సింహాచలం, పార్టీ మండల అధ్యక్షులు నడింపల్లి నూకరాజు, ప్రగడ చక్రరావు, బర్రె జగన్నాథం పాల్గొన్నారు.

నక్కపల్లి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో బలిరెడ్డి సత్యవతి హాకీ క్లబ్ క్రీడాకారుల మధ్య ఎఐసిసి జాతీయ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాల మాజీ అధికారి ప్రతినిధి మేడేటి శంకర్, డాక్టర్ రఘుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్రీడాకారులకు పాలు, గుడ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. బలిరెడ్డి హాకీ క్లబ్ నిర్వాహకులను సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.రఘు, నీలి అశోక్ కుమార్, నాగేశ్వరరావు, జి.కిరణ్, .చిన్ని పాల్గొన్నారు.

అనకాపల్లి: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూండ్రపు అప్పారావు మాట్లాడుతూ, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాధత్తం చేస్తున్న బిజెపి విధానాలను ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఐఆర్.గంగాధర్, గూడూరు వెంకటరమణ, దాసరి సంతోష్, రెడ్డి పైడిరాజు, ఎగ్గాడ అనంతలక్ష్మి, రమణమ్మ పాల్గొన్నారు.

నక్కపల్లిలో స్వీట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

రిక్షా కార్మికులకు దుస్తులు పంపిణీ

రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా అనకాపల్లి సర్వకామదాంబ పార్కు వద్ద భవన నిర్మాణ కార్మికులు, రిక్షా కార్మికులకు కాంగ్రెస్ నాయకులు దుస్తులు పంపిణీ చేశారు. ముందుగా కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బోయిన భాను మూర్తి యాదవ్, మలపురెడ్డి కోటేశ్వరరావు, సేనాపతి రాజు, కాళ్ళ వెంకట సత్యనారాయణ, కత్తెర శ్రీధర్, కెవి మాణిక్యం, సూరిశెట్టి ఆదిబాబు పాల్గొన్నారు.

కలెక్టరేట్, విశాఖ : కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ 52వ జన్మదిన వేడుకలను నగర కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొంప గోవిందరాజు ఆధ్వర్యాన కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ నాయకులు వజ్జిపర్తి శ్రీనివాసరావు, బమ్మిడి గంగాధర్, గుత్తుల శ్రీనివాసరావు, నియాజ్, లక్ష్మి, మంత్రి చంద్రశేఖర్, భగత్, కస్తూరి వెంకట్రావు, చినబాబు, వైఎస్ జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒల బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి- విలేకర్ల బృందం

మండల విద్యాశాఖాధికారులు బదిలీలు నేపథ్యంలో సోమవారం విశాఖ, అనకాపల్లి జిల్లాలోని ఆయా మండలాల్లో బాధ్యతలు చేపట్టారు.

అచ్యుతాపురం : మండల విద్యాశాఖాధికారిగా రజినీదేవి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆమెను పూర్వ ఎంఇఒ సిఆర్‌కె దేవరాయలు, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు బి వెంకటేశ్వరరావు, బి శ్రీనివాసరావు తదితరులు సత్కరించారు.

బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట ఎంఇఒ-2గా దిబ్బిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న బుద్ధ కాశీ విశ్వేశ్వరరావును జిల్లా విద్యాశాఖాధికారులు నియామకం చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎంఈఓ కార్యాలయంలో విధుల్లో చేరారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నేతలు దుర్గాప్రసాద్, దేవుడు బాబు అభినందనలు తెలిపారు.

చోడవరం : చోడవరం ఎంఇఒ-2గా కె.సింహాచలం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పెదబయల మండల విద్యాశాఖాధికారిగా పనిచేస్తున్న సింహాచలం బదిలీల కౌన్సిలింగ్‌లో చోడవరం ఎంఇఒ-2 బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిఆర్‌పిలు, ఆఫీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

నర్సీపట్నం టౌన్: నర్సీపట్నం మండల విద్యాశాఖ అధికారిగా నాగేంద్ర నియమి తులయ్యారు. ఈ మేరకు విశాఖలో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఆయనకు పదోన్నతి కల్పిస్తూ నర్సీపట్నం బదిలీ చేశారు. ఆయన వేములపూడి గవర్నమెంట్ హైస్కూల్ లో ప్రధానోపాధ్యా యులుగా పని చేస్తున్నారు. ఇక్కడ ఎంఈఓగా పని చేసిన సాయి శైలజను పరవాడ బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగునకు కృషి చేస్తానని తెలిపారు. నాడు-నేడు పనులు వేగవంతం చేస్తామన్నారు.

భీమునిపట్నం: మండల విద్యాశాఖాధికారి-2గా అట్టాడ జయప్రద సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. చంద్రంపాలెం జెడ్‌పి ఉన్నతపాఠశాల హెచ్‌ఎంగా పనిచేస్తూ, ఇటీవలే బదిలీపై పాయకరావుపేట మండలం పెంటకోట జెడ్‌పి హైస్కూల్‌కు వెళ్లిన జయప్రద, అక్కడి నుంచి బదిలీపై భీమిలి ఎంఇఒ-2 గా వచ్చారు. 2016 నుంచి ఇక్కడ ఎంఇఒగా పనిచేసిన కెఎ.బాలామణి సీతమ్మధార మండలానికి బదిలీపై వెళ్లారు. కొత్తగా ఎంఇఒగా బాధ్యతలు స్వీకరించిన జయప్రదను యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎ. పైడిరాజు, మండల అధ్యక్షులు ఎల్ఎ శ్రీనివాసరావు, ఆడిట్ కన్వీనర్ ఇ కోటేశ్వరరావు, మహిళా కార్య దర్శి ఎ సత్యకళ, మండల గౌరవాధ్యక్షులు యు రాంబాబు, తదితరులు అభినందించారు.

స్పందనకు దరఖాస్తులు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: మున్సిపాలిటీ బలిఘట్టం రెవిన్యూ సర్వే నెంబర్ 127, నర్సీపట్నం రెవిన్యూ 281/4లో ప్రభుత్వ భూమిని వైసిపి నాయకుడు కర్రి శ్రీను ఆక్రమించి వాణిజ్య సము దాయమును నిర్మించారని, తక్షణ మే చర్యలు చేపట్టాలని స్పందన లో ఆర్డీవో కు తెలుగుదేశం నాయకులు పైల గోవిందు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నర్సీపట్నంలో వైసీపీ నాయకుల ఆగడాలకు అంతులేకుండా పోతుందన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ, బలిమట్టం రెవిన్యూ, శారదనగర్‌లో కర్రి రమణబాబు, తాడిచెట్ల శ్రీనులు ఇరిగేషన్, ప్రభుత్వ భూమిని ఆక్రమణ చేసి, వాటిలో షాపులను నిర్మించారన్నారు. సర్వే చేసి ఆక్రమణ నిర్మాణాలను తొలగించాలని కోరారు. నర్సీపట్నం రెవిన్యూ 24వ వార్డులో ధనిమిరెడ్డివారి వీధి సర్వే నెం 281/4 లో ఇరిగేషన్, ప్రభుత్వ భూమినిఏకా శివ ప్రసాద్ ఆక్రమణ చేసి, వాటిలో షాపులను నిర్మించారన్నారు.

సమస్యలను తెలుపుతున్న నేతలు

నర్సీపట్నం మున్సిపాలిటీ 24వ వార్డు దనిమిరెడ్డివీధిలో మెయిన్ రోడ్డును అనుకొని ఉన్న వైన్ షాపును తొలగించాలని స్థానిక వార్డు కౌన్సిలర్ దానివి రెడ్డి మధు స్పందనలో ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ మధు మాట్లాడుతూ, గిరిజన బాలికల హాస్టల్, పాఠశాల ఆవరణలో వైన్ షాపు ఉండటంతో మద్యం సేవిస్తున్న మందుబాబులు భయ భ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహానికి ఎదురుగా కూర్చొన్ని మందుబాబులు వేళాపాల లేకుండా విచ్చలవిడిగా తాగుతున్నారన్నారు. మందు బాబులు అసభ్యకరమైన కామెంట్స్ చేస్తున్నారని, అక్కడ నుండి షాపును తరలించుటకు తక్షణమే చర్యలు చేపట్టాలని ఆర్డీవోను కోరారు.

నేడు మాడుగుల మండల సమావేశం

ప్రజాశక్తి-మాడుగుల: ఈనెల 20న మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ మీనా కుమారి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్న సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచ్‌లు హాజరు కావాలని కోరారు..

నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మశ్రీ

వైఎస్ఆర్ బీమా నగదుపంపిణీ

ప్రజాశక్తి -కొత్తకోట: ఇంటి పెద్దదిక్కును కోల్పోయి కుటుంబం వీధిన పడకుండా ఉండేందుకు వైఎస్ఆర్ భీమా పథకం ఎంతగానో దోహద పడుతుందని చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. రావికమతం మండలం చీమలపాడు పంచాయతీ శివారు ములకలపల్లి గ్రామానికి చెందిన గిరిజనుడు నీలాపు కొండబాబు నాలుగు నెలల క్రితం ప్రమాదవశాత్తు చెట్టు పైనుంచి పడి మృతి చెందాడు. వైయస్సార్ బీమా పథకం కింద మంజూరైన ఐదు లక్షల చెక్కును ఎమ్మెల్యే ధర్మశ్రీ ఆయన భార్య అచ్చియ్యమ్మకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు, డిసిఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్య దేవ్, మండల వైసీపీ కన్వీనర్ జగన్నాథరావు, తహసీల్దార్ మహేశ్వరరావు. సర్పంచ్ వంజరి గంగరాజు, ఎంపీటీసీ ఫోరమ్ లీడర్ పూడి దేవ, ఎంపిటిసి చిన్ని చినమ్మలు, ఉప సర్పంచ్ పందల దేవ, వైసీపీ బిసి సెల్ అధ్యక్షులు బేతా పాండు, తదితరులు పాల్గొన్నారు.

చెట్టు పై నుంచి జారి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-గొలుగొండ: గొలుగొండ మండలం లింగంపేట గ్రామానికి చెందిన అల్లు సత్తిబాబు(35) చింత చెట్టుపై నుండి పడి పోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కరెంట్ సిబ్బందితో కలిసి ఎల్‌సి తీసుకొని జంగిల్ క్లియరెన్స్ చేస్తుండగా సత్తిబాబు చింతచెట్టు కొమ్మ నరికి కిందకు దిగే సమయంలో కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు.

సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

అణుకులో అధికారుల పర్యటన

ప్రజాశక్తి -కోటవురట్ల: గొట్టువాడ శివారు అణుకు గ్రామంపై ఇటీవల పలు పత్రికల్లో వచ్చిన కథనాలపై ఐటిడిఏ అధికారులు స్పందించి సోమవారం గ్రామాన్ని సందర్శించారు. పాడేరు ఐటీడీఏకు సంబంధించిన డిటిడబ్ల్యుఓ శిరీష, మండల విద్యాశాఖ అధికారులు గ్రామాన్ని సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, గ్రామంలో ప్రత్యామ్నాయ పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. మాకవరపాలెం పిహెచ్సి వైద్యాధికారిణి సీతామాలక్ష్మి వైద్య పరీక్షలు నిర్వహించారు.

నేటి నుండి జగన్నాథస్వామి ఉత్సవాలు

ప్రజాశక్తి-మాడుగుల: ఈనెల 20వ తేదీ నుంచి జగన్నాథస్వామి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. మండల కేంద్రంలో పురాతన జగన్నాథ స్వామి ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు జరిపిన తరువాత, సాయంత్రం జగన్నాథ, బలభద్ర, సుభద్ర విగ్రహాలు రథం పై ఊరేగిస్తారు. ఇక్కడ నుండి గ వర వీదిలో కొలువు ఏర్పాటు చేస్తారు. ఈనెల 29న తిరుగు రదయాత్ర జరిపి ఆలయానికి విగ్రహాలు తీసుకు వస్తారు. అర్చకులు పండ నూకరాజు, దేవాదాయశాఖ అధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

పార్టీ పట్టించుకోలేదు

వైసిపి ఎమ్మెల్యే బాబూరావు ఎదుట దళితుల అసంతృప్తి

ప్రజాశక్తి -కోటవురట్ల: వైసిపి పార్టీ కోసం కష్ట పడి పని చేశాం..ఇప్పుడు మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదంటూ .సోమవారం జల్లూరు గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఎదుట దళితులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందజేయడంలో గ్రామ నాయకులు వివక్ష చూపుతున్నారని ఎమ్మెల్యే ఎదుట వాపోయారు. పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిన తర్వాత ఇప్పుడు జ్ఞాపకం వచ్చేమా అని ఎమ్మెల్యేను నిలదీశారు. ఇంటింటికి రేషన్ బియ్యం బండి, రైతు రథం కోసం దరఖాస్తు చేసుకున్నా అందలేదని వాపోయారు.కరోనాతో చనిపోయిన తమ కుమార్తెకు సబంధించిన పరిహారం అందలేదని అప్పారావు ఎమ్మెల్యేను నిలదీశారు. చనిపోయిన ఆమెకు ఒక కుమార్తె కూడా ఉందన్నారు. మృతురాలి కుమార్తె చదువుకుంటున్న మదర్స్ కాలేజీ యాజమాన్యానికి ఫోన్ చేసి ఫీజు విషయంలో ఆమెకు మినహాయింపు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుజాత, దత్తుడు రాజు, ఏఓ చంద్రశేఖర్, డిప్యూటీ తహసిల్దారు సోమశేఖర్, మండల వైసిపి అధ్యక్షులు కిల్లాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆవేదన వ్యక్తం చేస్తున్న దళితులు

జెఇఇలో సుగుణ ప్రతిభ

ప్రజాశక్తి -రావికమతం: మండలంలో కవగుంట పంచాయతీ శివారు బుడ్డిబంద గ్రామానికి చెందిన విద్యార్థిని జెఇఇలో ఉత్తమ ర్యాంకు సాధించింది. గ్రామానికి చెందిన సుగుణ ఒకటవ తరగతి నుంచి 4వ తరగతి వరకు బుడ్డి బంద ఎంపీపీ పాఠశాల, ఐదు నుండి 10 వరకు చీడికాడ మండలం కోణం పాఠశాల, ఇంటర్మీడియట్ విజయవాడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఐఐటి మెడికల్ అకాడమీలో విద్యాభ్యాసం పూర్తి చేసింది. జెఇఇ అడ్వాన్స్‌డ్‌లో 1139 వ ర్యాంకు సాధించింది. గ్రామ సర్పంచ్ దాసరి వరహాలు సుగుణను అభినందించారు.

వినతి పత్రం ఇస్తున్న అప్పలరాజు, రైతులు

జీడి మామిడి రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఎన్.నర్సాపురం గ్రామంలో తొమ్మిది మంది రైతులకు చెందిన జీడి మామిడి తోటలు దగ్ధమయ్యాయని, బాధిత రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు కోరారు. సోమవారం డిప్యూటీ తహశీల్దార్ నీరజకు బాధిత రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ, గ్రామానికి చెందిన రైతులకు చెందిన 4-50 ఎకరాల భూములో జీడి మామిడి తోటల్లో మంటలు చెలరేగి దగ్ధమయ్యా యన్నారు. వీరికి ఈ భూములు తప్ప వీరే ఆధారం లేదన్నారు. ఫలసాయం చేతికి అందివచ్చే సమయంలో అగ్నికి ఆహుతి కావడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్, రైతులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న అధికారులు ప్రజాప్రతినిధులు

డిగ్రీ కళాశాలకు స్థలం పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి వారపు సంత ప్రాంతంలో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని సోమవారం ఎంపీపీ రత్నం, తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో సీతారామరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు పరిశీలించారు. భవన నిర్మాణానికి సంబంధించిన స్థలంలో తుప్పలు తొలగింపు పనులను వారు పరిశీలించారు. త్వరలో ఎమ్మెల్యే గొల్ల బాబురావు చేతుల మీదుగా డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు..

ర్యాలీ నిర్వహిస్తున్న కార్యకర్తలు

పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్చాలి

ప్రజాశక్తి-గొలుగొండ:ఐదేళ్ల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలంటూ సోమవారం గొలుగొండ మండలం ఏఎల్పురం-4 అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ ఐదేళ్ల లోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంగతాయి, సత్యవతి, రామలక్ష్మీ పాల్గొన్నారు.

ఆశ్రమాల్లో సబ్జెక్టు టీచర్లను భర్తీ చేయాలి

ప్రజాశక్తి-పాడేరు: పాడేరు ఏజెన్సీలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పదోన్నతులపై సబ్జెక్టు టీచర్ల ఖాళీలను భర్తీ చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం ఐటిడిఏ వద్ద విలేకరులతో మాట్లాడుతూ, పాడేరు ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో గణితం, ఫిజిక్స్ వంటి సబ్జెక్టు టీచర్లు కొరతతో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని అన్నారు. దీంతో, విద్యార్థులు, తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి బాబు, పరమేష్‌లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను జయప్రదం చేయాలి

నర్సీపట్నంలో మాట్లాడుతున్న ఆర్‌డి జయరాం

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:జూలై 1 నుండి ప్రారంభించనున్న జగనన్న సురక్ష పథకంను జయప్రదం చేయాలని స్పెషల్ ఆఫీసర్, ఆర్డిఓ సిహెచ్ జయరాం కోరారు. ఎంపిడిఓ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని ఎంపిడిఓ జయ మాధవి అధ్యక్షత సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జయరాం మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళేందుకు సచివాలయ కన్వీనర్లు, ఎఫ్ఏఓలు, ఎంఎల్వోలు కృషి చేయాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదో తెలుసుకోవాల్సి ఉందన్నారు. కుల, ఆదాయ, జనన, మరణ, వివాహ పత్రాలు అందించేందుకు గుర్తించాలన్నారు. మ్యుటేషన్ లావాదేవీలు, ఆధార్ ఫోన్ నెంబర్ అనుసంధానము, పంట సాగు హక్కు కార్డులకు గుర్తించాలన్నారు. ఓటర్ లిస్ట్ లో జనన, మరణాలు, ప్రతి ఇంట్లో అందరూ ఓటు హక్కును కలిగి ఉన్నారా లేదా వంటి వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ అన్నాజీరావు, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నక్కపల్లి:జగనన్న సురక్షపై మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రత్నం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో సీతారామరాజు జగనన్న సురక్ష విధివిధానాలను వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, ఈఓపిఆర్‌డి వెంకటనారాయణ పాల్గొన్నారు .

కోటవురట్ల:జగనన్న సురక్షపై మండల సమావేశం మందిరంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, తహసిల్దారు జానకమ్మ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి సుబ్రహ్మణ్యం, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు..

మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత

ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు

ప్రజాశక్తి-మాడుగుల:కోట్లాది రూపాయలతో ప్రజల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్టు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు.సోమవారం వీర నారాయణం గ్రామంలో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేని విధంగా కోట్లాది రూపాయలతో గ్రామ అబివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఇంటింటికీ మంచి నీరు సరఫరా కోసం 97 లక్షలు ఖర్చు చేశామని, జగనన్న ఇళ్ల నిర్మాణానికి 2.65 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. జడ్పీ ఉన్నత పాఠశాల లో 46 లక్షలతో చేపడుతున్న నాడు నేడు పనుల శిలా ఫలకం ఆవిష్కరించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. జాతీయ మానసిక వికలాంగ సంస్థ ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు బహుమతులు అందించారు. శిరీష అనే విద్యార్థినికి వీల్ చైర్ అందించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నేతలు పాల్గొన్నారు.

వృద్ధులతో మాట్లాడుతున్న బూడి

ఎమ్మెల్యే ధర్మశ్రీకి నిరసన సెగ

ప్రజాశక్తి-కొత్తకోట:రావికమతం మండలం చీమలపాడు పంచాయతీలో గడపగడపకి మన ప్రభుత్వంలో భాగంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ధర్మశ్రీకు స్థానిక గిరిజనుల నుంచి నిరసన సెగ తగిలింది. పలు సమస్య లపై గిరిజనులు నిలదీశారు. నాన్ షెడ్యూల్ ఏరియా గిరిజన గ్రామా లను షెడ్యూల్ ఏరియాలో చేర్చాలని, రోడ్డు లేని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని నినాదాలు చేశారు. గిరిజనుల జీడి మామిడి తోటలకు దళారీల నుండి రక్షణ కల్పించాలని, పాఠశాలను ఏర్పాటు, తాగు నీరు, రేషన్ సరఫరాలో అవక తవకలపై నిల దీశారు. కొత్తకోట సిఐ సయ్యద్ ఇలియాస్ అహ్మద్, ఎస్ఐ విభూషణరావు జోక్యం చేసుకొని గిరిజన, ప్రజా సంఘాల నాయకులకు సర్ది చెప్పడం తో ఆందోళన విరమించారు. అనంతరం ఎమ్మెల్యే, అధికారులు గ్రామస్తులతో సమావేశం నిర్వహించి సమస్యలపై అరా తీసారు. ఈ కార్యక్రమంలో ఎం పిపి పైల రాజు, తహసీల్దార్ మహేశ్వరరావు పాల్గొన్నారు.

ధర్మశ్రీకి సమస్యలు చెపుతున్న మహిళలు

'తోకాడ' సమస్యలపై వినతి

ప్రజాశక్తి, ఎంవిపి కాలనీ : జివిఎంసి పరిధిలోని తోకాడ ప్రాంతానికి చెందిన సమైక్య అపార్ట్‌మెంట్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, గ్రీన్ లైఫ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సిరి ఎన్‌క్లేవ్ ఓనర్స్ వెల్ఫేయిర్ అసోసియేషన్ సభ్యులు తమ ప్రాంతంలోని సమస్యలపై జివిఎంసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్న చెబుదాం కార్యక్రమంలో కమిషనర్ సిఎం.సాయికాంత్‌వర్మకు వినతిపత్రం అందించారు. చెత్త తరలింపుపై అధికారులు అలసత్వం చూపిస్తున్నారని, ఈ సమస్యపై సత్వరమే చర్యలు చెప్పట్టాలని సమైక్య అపార్ట్‌మెంట్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.వెంకటేశ్వరరావు, ఎ.తవిటయ్య ఆధ్వర్యాన సభ్యులు కమిషనర్‌ను కలిసి కోరారు. అపార్ట్‌మెంట్ ప్లాట్లలో నివాసముంటూ ఏటా అదనంగా పెంచుతున్న 15 శాతం ఆస్తిపన్నును ముందస్తు చెల్లింపులతో జివిఎంసికి ఆదాయం అందించడంలో తోడ్పాటునందిస్తున్నామని వివరించారు. తోకాడ ప్రాంతంలోని సమైక్య, గ్రీన్ లైఫ్, సిరి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లలో నివాసముండే తాము విశాఖ అపార్ట్‌మెంట్స్ అండ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (వార్వా), నివాస్‌లో సభ్యులుగా ఉన్నామని తెలిపారు. గత పది రోజులుగా అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో చెత్తను తరలించటంలేదని, దీంతో ఈగలు, దోమలు విజృంభించి అనారోగ్య సమస్యలకు దారితీస్తున్నాయని వివరించారు. సమస్యను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్తే వాహనాలు మరమ్మతుల్లో ఉన్నాయని చెబుతూనే, 'మీరు యూజర్ చార్జీలు చెల్లించనందున చెత్త తరలించబోం' అని చెబుతున్నారని వివరించారు. చెత్త యూజర్ చార్జీల విషయం హైకోర్టులో వార్వా, నివాస సంఘాల తరపున కేసు ఉన్నందున తీర్పు కోసం ఎదురు చూస్తున్నామని తాము చెప్పామని, అయితే చెత్త తరలించబోమని అధికారులు చెబుతున్నారని తెలిపారు. ఈ విషయంలో కమిషనర్ జోక్యం చేసుకొని చెత్త తరలించేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమైక్య అపార్ట్‌మెంట్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాస్, గ్రీన్ లైఫ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నారాయణ, సిరి ఎన్‌క్లేవ్ ఓనర్స్ వెల్ఫేంర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జె.దుర్గారావు, వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కమిషనర్‌కు సమస్యలు వివరిస్తున్న వెంకటేశ్వరరావు, తదితరులు

'మిడ్డే'కు ఉచితంగా గ్యాస్ సరఫరా చేయాలి

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ : మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని, వేతనాలు పెంచాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన సోమవారం సాయంత్రం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద గ్యాస్‌బండలు, వంటపాత్రలతో నిరసన తెలిపారు. జగన్‌మోహనీ సినిమాలో మాదిరిగా కాళ్ళను పొయ్యిలో పెట్టుకొని నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం విశాఖ వస్తున్న సందర్భంగా తమ సమస్యలపై స్పందించాలని వారు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు పి.మణి, జి.మంగశ్రీ, డి.వరలక్ష్మి మాట్లాడుతూ, జివిఎంసి, ఆనందపురం, భీమిలి మండలాల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్ర నిర్వహిస్తోందని తెలిపారు. ఈ సంస్థ ఉడకపెట్టిన గుడ్లు, అంబలి సరఫరా చేయటం లేదన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులే గుడ్లు ఉడకబెడుతున్నారని, అంబలి కాస్తున్నారని చెప్పారు. ఒక గుడ్డు ఉడకపెట్టినందుకు 10 పైసలు గ్యాస్ నిమిత్తం ప్రభుత్వం చెల్లిస్తోందని, అంబలికి ఏమీ చెల్లించటం లేదని తెలిపారు. పాత్రలు ఇవ్వలేదన్నారు. గ్లాసులు, పాత్రలు, ప్లేట్లు శుభ్రం చేయడానికి కనీసం సబ్బులు, సర్ఫ్ కూడా ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. 1100 మంది విద్యార్థులు ఉన్న పాఠశాల్లో ఒక్క కార్మికురాలే పనిచేస్తోందన్నారు. తమ శ్రమను చూసి కొంతమంది ప్రధానోపాధ్యాయులు గ్యాస్ విడిపిస్తున్నారని తెలిపారు. విపరీతమైన పని భారాన్ని, ఆర్థిక దోపిడీని భరిస్తున్నామన్నారు. తమకు గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని, లేకుంటే అక్షయపాత్ర వారు తెచ్చే భోజనం మాత్రమే వడ్డిస్తామని స్పష్టంచేశారు. తమకు వచ్చే రూ.3 వేలలో రూ.1200తో గ్యాస్ విడిపించలేమన్నారు. ఎస్ఎంసిహెచ్ హైస్కూల్‌లో 1100 మంది విద్యార్థులకు గుడ్లు ఉడకబెట్టడానికి, అంబలి వండటానికి నెలకు 2 గ్యాస్ సిలిండర్లులు అవసరమవుతున్నాయని తెలిపారు. తాము చేస్తున్న పనిని దృష్టిలో పెట్టుకొని వేతనాలను, విద్యార్థుల సంఖ్య ఆధారంగా కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కళాచందన, ఎస్.నిర్మల, దేవి, పార్వతి, అన్నవరం, కనకమహాలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికులు